ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కాకినాడ

జిల్లా వార్తలు

గురువారం 12 జూన్ 2025 | 3

కాకినాడ ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 36(బుధవారం)
కనిష్ఠం : 28

నేటి నుంచి రంగరాయలో 'ఎరెవ్నా 4.0' 5

నేడు కాకినాడ 'ఐడియల్' కళాశాలలో చిరంజీవినీకుమారి సంస్మరణ సభ

నేడు కేంద్రమంత్రి రాక

కాకినాడ,జూన్ 11(ఆంధ్రజ్యోతి): కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ గురువారం కాకినాడ జిల్లాకు రానున్నారు. '11 ఏళ్ల మోదీ పాలన సంకల్పంతో సాకారం' పేరుతో కాకినాడ ఫైండా చలమయ్య కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10.30 గంటలకు ముందుగా మీడియా మిత్రులతో సమావేశమవుతారని, అనంతరం వివిధ రంగాల నిపుణులతో మమేకమై పలు అంశాలపై ఇష్టాగోష్ఠిలో పాల్గొంటారని బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, మీడియా కోఆర్డినేటర్ తుమ్మలపల్లి నారాయణరావు(నాని) తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు



రాష్ట్రప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తవుతుండడంతో జిల్లావ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. జగ్గంపేటలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ఏరువాక సాగారో అన్నో..



ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో నాగలితో దుక్కి దున్నుతున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

పలుచోట్ల ఏరువాక పౌర్ణమి

పల్లెల్లో రైతులు బుధవారం ఏరువాక పౌర్ణమి నిర్వహించారు. నాగలికి పూజ చేసి వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నాగలితో దుక్కి దున్నారు. పిఠాపురంలోని విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో పీఠాధిపతి డాక్టర్ ఉమర్ఆలీషా దుక్కి దున్నారు.

నేడు అమరావతికి కలెక్టర్, ఎస్పీ

కలెక్టరేట్(కాకినాడ), జూన్ 11(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాదిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అమరావతిలో గురువారం జరగనున్న సీఎం చంద్రబాబు సమావేశానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందుమాధవ్ వెళ్లారు. జిల్లాలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు బయలుదేరి వెళ్లారు. నియోజకవర్గాల విజన్‌ప్లాన్‌తోపాటు 2025-26లో సాధించాల్సిన పురోగతి, అభివృద్ధిపై చర్చిస్తారు. గురువారం మధ్యాహ్నం సీఎం సమావేశం జరగనుంది.



మోగనున్న బడిగంట

- నేటినుంచి పాఠశాలల పునఃప్రారంభం
- తెరుచుకోనున్న 1260 ప్రభుత్వ, 20 ఎయిడెడ్, 596 ప్రైవేట్ పాఠశాలలు

కాకినాడ రూరల్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల తర్వాత విద్యార్థులు గురువారం నుంచి బడిబాట పట్టనున్నారు. జిల్లావ్యాప్తంగా 1260 ప్రభుత్వ, 20 ఎయిడెడ్, 596 ప్రైవేట్ పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. విద్యార్థులంతా సెలవుల అనంతరం తిరిగి పుస్తకాల సంచితో పాఠశాలలకు వెళ్లనున్నారు. కూటమి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమిస్తూ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తోంది. పునఃప్రారంభం కంటే ముందే విద్యార్థులకు ఉత్సాహభరితమైన వాతావరణాన్ని పాఠశాలల్లో కల్పించారు. విద్యార్థులకు తొలిరోజే పూర్తిస్థాయిలో పుస్తకాలను అందజేయనున్నారు. త్వరలో ప్రతి విద్యార్థికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

● జిల్లాలో విద్యార్థులు ఎందరంటే..

జిల్లాలో 1260 ప్రభుత్వ ఫౌండేషన్, బేసిక్ ప్రైమరీ, మోడల్ ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, ఉన్నత పాఠశాలు, 20 ఎయిడెడ్ పాఠశాలలున్నాయి. 596 ప్రైవేట్ పాఠశాలలుండగా మొత్తం 1876 తెరుచుకోనున్నాయి. వీటిల్లో మొత్తం 2,89,779మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వపాఠశాలల్లో 1,21,513మంది, ఎయిడెడ్ పాఠశాలల్లో 3295మంది, ప్రైవేట్ పాఠశాలల్లో 1,64,971మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 1నుంచి 10వ తరగతి వరకూ చదివే విద్యార్థులందరికీ విద్యార్థి మిత్ర కిట్లను త్వరలో విద్యార్థులకు అందజేయనున్నట్లు సమగ్ర శిక్ష సీఎంవో నాగేశ్వరరావు తెలిపారు.

● అన్ని పాఠశాలలు ప్రారంభం: డీఈవో, పిల్లి రమేష్

జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు గురువారం పునఃప్రారంభంకానున్నాయి. ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకూ తరగతులు జరుగుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నాం.

ఆదివారం కూడా రేషన్ ఇవ్వాలి

- ఇప్పటివరకు 81.70శాతం సరుకుల పంపిణీ
- జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి సత్యనారాయణరాజు

కలెక్టరేట్(కాకినాడ), జూన్ 11(ఆంధ్రజ్యోతి): రేషన్ దుకాణాల్లో ఆదివారం కూడా సరుకులు పంపిణీ చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి రుద్రరాజు సత్యనారాయణరాజు ఆదేశించారు. ఈ మేరకు ఆయన జిల్లాలో రేషన్‌డీలర్లకు ప్రత్యేకంగా ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లాలో 6,43,874 రేషన్‌కార్డులు ఉండగా ఇప్పటివరకు 5,26,016 మందికి అంటే 81.70శాతం సరుకులు పంపిణీ చేశామన్నారు. ఏలేశ్వరం మండలం యర్రవరంలో రేషన్‌దుకాణం నెం.15 డీలర్ అడ్వొకేట్‌గా ప్రాక్టీస్‌చేస్తూ డీలర్‌గా ఉన్నందుకు నోటీసులు ఇచ్చామన్నారు.

జిల్లా ఇన్‌చార్జి డీసీవోగా కుమార్

కలెక్టరేట్(కాకినాడ), జూన్ 11(ఆంధ్రజ్యోతి): జిల్లా ఇన్‌చార్జి డీసీవోగా వీబీఎంఎం కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఏపీసీఎస్‌ఏ అమరావతి జిల్లా కమిటీ సభ్యులు, డీసీవో ఆఫీసు సూపరింటెండెంట్లు అభినందనలు తెలిపారు. ఇప్పటివరకు డీసీవోగా పనిచేసిన వెంకటకృష్ణ బదిలీపై కర్నూలు వెళ్లారు.

ఏడాది.. ఏమైంది..



- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనంతా అభివృద్ధి మంత్రం
- నియోజకవర్గాల్లో పేరుకుపోయిన అనేక సమస్యలకు రూ.850 కోట్లకుపైగా వ్యయం
- బుధవారం జిల్లావ్యాప్తంగా రూ.157.37కోట్లతో 1,172 పనుల ప్రారంభం, శంకుస్థాపనలు
- జాబితాలో వంతెనలు, కాలువలు, హాస్టల్‌బ్లాకులు, సైన్స్‌ల్యాబ్‌లు, జూనియర్‌కాలేజీల నిర్మాణం
- ఏడాదికాలంగా ఎక్కడికక్కడ నిరంతరం ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యేలు
- నిధులు రాబట్టేందుకు అనేకసార్లు సీఎం వద్దకు పరుగులు



కొండబాబు కాకినాడ సిటీ | పంతం నానాజీ కాకినాడ రూరల్ | చినరాజప్ప పెద్దాపురం | జ్యోతుల నెహ్రూ జగ్గంపేట | వరుపుల సత్యప్రభ ప్రత్తిపాడు | యనమల దివ్య తుని | ఉదయ్‌శ్రీనివాస్ ఎంపీ | సానా సతీష్ ఎంపీ

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

పల్లెగూటికి పండగొచ్చింది.. ఐదేళ్లపాటు పోయిన అభివృద్ధి కళ మళ్లీ కళకళాడింది. ప్రజలకు ఏది అవసరమో గుర్తించి పరుగుపరుగున పనులన్నీ కూటమి ప్రభుత్వం పూర్తి చేయించింది. రహదారులు, కాలువలు, వంతెనలు, గోశాలలు, మంచినీటి వసతి, కాలేజీల నిర్మాణం, హాస్టల్ భవనాలు, సైన్స్ ల్యాబ్‌లు ఇలా ఎన్నో ఎన్నెన్నో శాఖల వారీగా ఏడాదిలో పనులు పూర్తి చేసుకున్నాయి. మరికొన్ని పూర్తయ్యే దిశగా కదులుతున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించింది. కీలకమైన పనులెన్నో నెరవేర్చింది.. పల్లెల్లో సమస్యలను పరిష్కరించి కొత్త వెలుగు నింపింది. అటు ఎమ్మెల్యేలు సైతం ఏడాదిలో నిరంతరం జనంతోనే గడిపారు. వారం వారం ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించి పరిష్కరించడం, పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే ధ్యేయంగా కదిలారు. అటు పిఠాపురం ఎమ్మెల్యేగా, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ ఏడాదిలోనే తనదైన ముద్రవేశారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధుల వరద పారించారు. అయితే ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలు ఏడాది పాలనలో చాలావరకు కదల్లేదు. ఏలేరు, సుద్దగడ్డ ఆధునికీకరణ పనులు మొదలుకుని తాండవ రిటైనింగ్‌వాల్, మల్లవరం ఎత్తిపోతల పథకం, మెట్ట గ్రామాలకు తాగునీటి సమస్య పెండింగ్‌లోనే ఉన్నాయి.

జనం కోసం..

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కలిపి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు రూ.850కోట్ల వరకు మంజూరయ్యాయి. ఇందులో ఒక్క పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి పవన్ రూ.308కోట్ల వరకు నిధుల వరద పారించారు. పిఠాపురం ఏరియా ఆసుపత్రి సామర్థ్యం పెంచడం నుంచి పట్టణంలో ఆర్వోబీ నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతులు మంజూరు చేయించడం వరకు కృషి చేశారు. ప్రధానంగా ఏడాది వ్యవధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిసారించింది. రహదారుల మరమ్మతు, భవనాల నిర్మాణం, నిలిచిపోయిన ఇళ్ల పూర్తి,కొత్త కాలేజీ భవనాల నిర్మాణం, కొత్త బ్లాకులు ఇలా అన్నివర్గాల ప్రజలకు అవసరమైన పనులపై దృష్టిసారించి అన్నింటిని దాదాపు పరిష్కరించింది. అటు నేటితో ఏడాది పాలన పూర్తవుతున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా బుధవారం అనేక పనులకు ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఏడు నియోజకవర్గాల్లో కలిపి 11 ప్రభుత్వశాఖల పరిధిలో 1,127పనులకు శ్రీకారం చుట్టారు. వీటి విలువ రూ.157.37కోట్లు. ప్రధానంగా జగ్గంపేటలో రూ.6.33 కోట్లతో తాగునీటి పనుల ప్రారంభంతోపాటు, రూ.6 కోట్లతో జగ్గంపేటలో బ్రిడ్జిలు, రహదారి పనులకు శ్రీకారం చుట్టినవి ఉన్నాయి. రూ.3.36కోట్లతో ప్రత్తిపాడు పరిధిలో పంపా పనులకు శ్రీకారం చుట్టారు. రూ.3.30కోట్లతో పెద్దాపురంలో రహదారి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. భారీ పనులకు సంబంధించి కాకినాడ సిటీ రూ.21కోట్లు, కాకినాడ రూరల్ రూ.18కోట్లు, ప్రత్తిపాడు, తునిలో రూ.35కోట్ల వరకు పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. చిన్న పనులకు సంబంధించి ఏడు నియోజకవర్గాల్లో మరో రూ.70కోట్ల విలువైన వాటికి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఏడాది పాలనలో అప్పటికే ఏళ్ల తరబడి నిలిచిపోయిన పోలవరం కాలువ పనులను ప్రభుత్వం చేపట్టింది.

జనంతోనే...

జిల్లాలో ఏడాది వ్యవధిలో ఎమ్మెల్యేలు నిరంతరం జనంతోనే మమేకమయ్యారు. గడచిన అయిదేళ్ల వైసీపీ పాలనలో నియోజకవర్గాల్లో వందలాది సమస్యలు పేరుకుపోవడం, మౌలిక సదుపాయాల ఊసే మర్చిపోవడంతో వాటి పరిష్కారంపై ఎక్కువ శ్రద్ధ వహించారు. నిరంతరం గ్రామాల్లో తిరుగుతూ జనం సమస్యలను తెలుసుకోవడం వాటి పరిష్కారానికి అధికారుల ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడమే పనిగా పెట్టుకున్నారు. నిధులు మంజూరైన వాటికి పనులు వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపారు. నియోజకవర్గాల్లో రీసర్వే బాధితులు వేలల్లో ఉండడంతో వారి నుంచి అర్జీలు తీసుకుని అధికారుల ద్వారా పరిష్కరించే బాధ్యత చేపట్టారు. ప్రజాదర్బార్‌లు నిర్వహించి అక్కడికక్కడే సమస్యలు ప్రజలనుంచి తెలుసుకుని పరిష్క రించే బాధ్యత చేపట్టారు. పిఠాపురం ఎమ్మెల్యే హోదాలో పవన్‌కల్యాణ్ ఏడాదిలో అయిదుసార్లు నియోజకవర్గంలో పర్యటించారు. జిల్లా కలెక్టర్ ద్వారా అనేకసార్లు పిఠాపురంలో గ్రీవెన్స్‌సెల్ ద్వారా అర్జీలు స్వీకరించారు. పవన్ వచ్చినప్పుడు స్వయంగా ఆయన కూడా అర్జీలు తీసుకున్నారు. సముద్రపుకోత, ఆర్వోబీ సమస్యలపై కేంద్రంతో మాట్లాడి ఈరెండింటి సమస్య పరిష్కారంకోసం చొరవచూపారు. కాకినాడ సిటీలో ఎమ్మెల్యే కొండబాబు నిత్యం వార్డుల్లో పర్యటించారు. వైసీపీ హయాంలో గంజాయి సేవనం కోసం డంపింగ్‌యార్డు పేరుతో మూసేసిన రహదారిని తెరిపించారు. జగన్నాథపురం రహదారి మరమ్మతులు పూర్తిచేయించారు. కాకినాడరూరల్‌లో ఎమ్మెల్యే నానాజీ అస్తవ్యస్తంగా ఉన్న రహదారులను పట్టుబట్టి మరమ్మతులు చేయించారు. నియోజకవర్గాన్ని ఓ దారికి తెచ్చారు. తాగునీటి సమస్య చాలావరకు పరి ష్కరించారు. పెద్దాపురం నియోజకవర్గం పరిధిలో ఏడీబీ రహదారి నరక ప్రాయంగా ఉండగా, ఇప్పుడది అద్దంలా మారింది. వరదలు,వర్షాలకు అనేక కాలువలు, వంతెనలు కూలిపోయే స్థితిలో ఉండగా కొత్తగా వాటి నిర్మాణం కోసం నిధులు రప్పించారు. జగ్గంపేట నియోజకవర్గంలో రహదారులు, తాగునీటి సమస్య దారుణం. ఎమ్మెల్యే నెహ్రూ అధికారులను ఊరుకులు పరుగులు తీయించి అనేక సమస్యలను పరిష్కరించారు. సీఎం చంద్రబాబు ను అనేకసార్లు కలిసి నియోజకవర్గంలో మల్లవరం ఎత్తిపోతల పథకం, పంపింగ్ స్కీంలకు నిధులు రాబట్టారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో తొలిసారి ఎమ్మెల్యేగా సత్యప్రభ నిరంతరం జనంతో మమేకయ్యారు. ప్రత్తిపాడు, రౌతులపూడి, ఏలేశ్వరం మండలాల్లో అడుగుతీసి అడుగువేయలేని రహదారులను బాగు చేయించారు. జనం సమస్యలను తెలుసుకుంటూ అధికారుల ద్వారా పరిష్కారం చూపించారు. తుని నియోజకవర్గ ఎమ్మెల్యే దివ్య నియోజకవర్గంలో పేరుకుపోయిన అనేక సమస్యలకు ఏడాదిలో పరిష్కారం చూపారు. రోడ్లు, వంతెనల మరమ్మతులు చేయించారు. కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌లు తమ స్థాయిలో పార్లమెంట్‌లో జిల్లాసమస్యలు ప్రస్తావించారు. వీటికి నిధులు రాబట్టేందుకు ప్రయత్నించారు. ఎంపీ ఉదయ్ కాకినాడ ఐఐఎఫ్‌టీ నిర్మాణానికి తనవంతు ప్రయత్నించారు. దీంతో రూ.25కోట్లు విడుదలైంది. కాకినాడలో సాగరమాల రహదారులు, పోర్టుల అభివృద్ధి పనులు కదిలేలా మంత్రులతో మాట్లాడడం, పార్లమెంట్‌లో ప్రస్తావించి సమస్యల పరి ష్కారం కోసం కృషిచేశారు.

హామీలు..సమస్యలు అలాగే..

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పవన్ పలు కీలక హామీలు ఇచ్చారు. ఏలేరు, సుద్దగడ్డ ఆధునికీకరణ చేపడతామని చెప్పారు. కానీ ఇప్పటికీ అది నెరవేరలేదు. ఇప్పటికీ ఆధునికీకరణ జరగక గతేడాది ఏలేరు వరదలకు జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు వణికిపోయాయి. వేలాది ఎకరాల్లో పంట నష్టపోయింది. కాకినాడసిటీ నియోజకవర్గంలో కార్పొరేషన్, స్మార్ట్‌సిటీ నిధులతో అనేక పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సి ఉన్నా నిధుల్లేక ఆగిపోయాయి. తుని నియోజకవర్గంలో తాండవ రిటైనింగ్ వాల్ నిర్మాణం ఇప్పటికీ జరగలేదు. పుష్కరకాలువలు అస్తవ్యస్తం గా మారాయి. ప్రత్తిపాడు నియోజకవర్గంలో సుబ్బారెడ్డి సాగర్ ప్రాజెక్టు అభివృద్ధి నిలిచిపోయింది. జగ్గంపేటలో మల్లవ రం ఎత్తిపోతలపథకం మధ్యలోనే ఆగిపోయింది. పెద్దా పురంలో ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామన్న హామీ నెరవేరలేదు.

దశ దిశ మారేలా..



- పిఠాపురంపై పవన్ ప్రత్యేక ముద్ర : ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం హోదాలో అభివృద్ధికి కృషి
- ఏడాదిలో నియోజకవర్గంలో రూ.308 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

(ఆంధ్రజ్యోతి-పిఠాపురం)

దేశమంతా పిఠాపురం వైపు చూసేలా అభివృద్ధి చేస్తాను. ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా అంటూ ఎన్నికల ముందు, తర్వాత నియోజకవర్గానికి వచ్చిన సమయంలో డిప్యూటీ సీఎం, పిఠాపురం శాసనసభ్యుడు పవన్‌కల్యాణ్ చేసిన ప్రకటన. అన్నట్టుగానే దశ దిశ మారేలా పిఠాపురాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారు. ఏడాది కాలంలోనే అభివృద్ధి పనులు నిమిత్తం రూ. 308 కోట్లు మంజూరు చేయించి పలు పనులను పూర్తి చేయగా, మరికొన్ని పురోగతిలో ఉండగా, మిగిలినవి త్వరలోనే ప్రారంభం కానున్నాయి.

- పిఠాపురం పట్టణంలోని ఉప్పాడ రైల్వేగేటు వద్ద గల ఆర్వోబీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ.90 కోట్లు నిధులు మంజూరు చేయించారు. భూసేకరణ ప్రక్రియ పూర్తి కాగానే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తారు.
- పిఠాపురం ప్రభుత్వాసుపత్రిని 30 పడకల నుంచి 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడంతోపాటు రూ.34కోట్లతో అదనపు భవనా లు, ఆపరేషన్ థియేటర్లు అత్యాధునిక స్కానింగ్ ఇతర సదుపాయాల కల్పనకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఉన్న వారితో కలిపి 23 మంది వైద్య నిపుణులను ఇక్కడ నియమించనున్నారు.
- గొల్లప్రోలు పట్టణం, మండలంలో రూ.5.52 కోట్ల సీఎస్‌ఆర్ నిధులతోపాటు వివిధ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.
- సుద్దగడ్డ వరదలు, అధిక వర్షాలు కురిసిన సమయాల్లో రాకపోకలు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్న గొల్లప్రోలు జగనన్న కాలనీవాసులు కోసం రూ. 4కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు.
- యు.కొత్తపల్లిలో రూ.2కోట్లు వ్యయంతో టీటీడీ కల్యాణమండపం, గొల్లప్రోలు విష్ణాలయంలో రూ. 1.32కోట్లతో ప్రాకార మండపం, చేబ్రోలు సీతారామస్వామి దేవస్థానంలో రూ.48లక్షలతో కాలక్షేప మందిరం నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు.
- రూ.3 కోట్లు వ్యయంతో 189 మినీ గోకులాలు, గుంతల లేని రహదారులు లక్ష్యంగా రూ. 6.80 కోట్లు రోడ్ల మరమ్మతుల పనులను పూర్తి చేశారు. 20.98 కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.
- పిఠాపురం నియోజకవర్గంలో 3,456 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడంతోపాటు రూ. 8.64 కోట్లతో కుట్టుమిషన్లు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2వేల మంది రైతులకు టార్పాలిన్లు అందజేశారు.



మిరియాల శిరీషాదేవి, ఎమ్మెల్యే రంపచోడవరం నియోజకవర్గం, అల్లూరి జిల్లా

రాజఒమ్మంగి మండలంలోని మడేరు వాగుపై కిర్రాబు ఆనకట్టను మంజూరు చేయించి పూర్తిచేయడం హామీగా ఇచ్చారు. దీని నిర్మాణంతో 4 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంది. ఈ ప్రాజెక్టును మంజూరు స్థాయికి తీసుకువచ్చారు. రూ.30 కోట్లతో ఏడు ముఖ్యమైన రహదార్ల పనులు మంజూరు. రూ.9.60 కోట్లతో సీఎస్ఎస్ నిధులతో పీఎం జన్మాన్ ద్వారా మల్టీ పర్పస్ భవనాల నిర్మాణం పూర్తి. రూ.100 కోట్లకుపైగా రోడ్ల నిర్మాణ పనులు.జలజీవన్ మిషన్ ద్వారా రూ.10.09 కోట్లతో 51 ఆవాసాల్లో తాగునీటి సదుపాయం.

కల్తీ పెట్రోలు, డీజిల్ ట్యాంకర్లపై దాడులు

కలెక్టరేట్(కాకినాడ), జూన్ 11(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కల్తీపెట్రోలు, డీజిల్, బయోడీజిల్ ట్యాంకర్లపై అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. శాంపిల్స్ సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌లకు పంపుతున్నారు. వారంరోజులుగా పౌరసరఫరాలశాఖ అధికారులు, పోలీసులు సంయుక్తంగా పెద్దాపురం, కాకినాడ పరిసర ప్రాంతాల్లో పెట్రోలు, డీజిల్ లారీట్యాంకర్లపై దాడులు చేస్తున్నారు. ఇవి పెట్రోలు, డీజిల్, బయోడీజిల్‌ను ఎక్కడినుంచి ఎక్కడకు సరఫరా చేస్తున్నాయి. వాటిలో నాణ్యత పరీక్షించేందుకు శాంపిల్స్ సేకరిస్తున్నారు. వీటిని పరీక్ష నిమిత్తం తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో ఉన్న హెచ్‌పీసీఎల్ టెర్మినల్స్ ల్యాబ్‌కు, విజయవాడలో ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌లకు పంపుతున్నారు. ఇటీవల కాకినాడ వన్‌టౌన్ పోలీసులు తనిఖీలు చేసి ఒక ఆయిల్ ట్యాంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. దానినుంచి శాంపిల్ సేకరించి జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు పంపుతున్నారు.

శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌లకు తరలింపు

మెరైన్ ఫ్యూయల్ ముసుగులో..

కాకినాడ పరిసరాల్లో మెరైన్ ఫ్యూయల్ పేరిట కల్తీ దందా జరుగుతున్నట్లు అధికారులు చెప్పున్నారు. ఆ పేరుతో బయోడీజిల్ అమ్ముతున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న పెట్రోలులో కిరోసిన్ కలిపి కల్తీ చేస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదులు వస్తున్నాయి. కల్తీ పెట్రోలు, డీజిల్ లారీ ట్యాంకర్లు రాత్రివేళల్లో గమ్యస్థానాలకు చేరుతున్నట్లు అధికారులు గుర్తించారు.

నివేదిక వచ్చిన తర్వాత చర్యలు

ఇటీవల కల్తీ పెట్రోలు, డీజిల్‌పై ఫిర్యాదులు వచ్చాయని, లారీట్యాంకర్లను తనిఖీచేసి శాంపిల్స్ సేకరించామని, వీటిని ల్యాబ్‌కు పంపుతున్నామని జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి రుద్రరాజు సత్యనారాయణరాజు తెలిపారు. కల్తీ జరిగినట్లు నిర్ధారణ అయితే కంపెనీలపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఉద్యాన పంటల నిర్వహణ మూడేళ్ల వరకు ప్రభుత్వానిదే

- డ్వామా పీడీ వెంకటలక్ష్మి

కలెక్టరేట్(కాకినాడ), జూన్ 11(ఆంధ్రజ్యోతి): ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు శుభవార్త.. మూడేళ్ల వరకు ని ర్వహణ ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని డ్వామా పీడీ వెంకటలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన వెలువరించారు. జాబ్ కార్డు కల్గిన చిన్న, సన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 2వేల ఎకరాల్లో ఉద్యాన పంటలసాగు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. రైతులు మామిడి, చీని, బత్తాయి, నిమ్మ, జామ, తైవాన్ జామ, సపోట, కొబ్బరి, అల్లా నేరేడు, చింత, సీతాఫలం, దానిమ్మ, అంజూర, యాపిల్, బెర్, అవకాడో, పనస, డ్రాగన్‌ఫ్రూట్, గులాబీ, మల్లె, మునగ పంటలను సాగుచేయవచ్చునన్నారు. దరఖాస్తులను ఎంపీడీవోకుగాను, ఏపీఓకుగాను సమర్పించాలన్నారు.

ఇక రుచికరంగా బడి భోజనం

- పాఠశాలలకు చేరిన సన్నబియ్యం
- 25 కిలోల చొప్పున 15,295 బస్తాల రైస్ బ్యాగ్‌ల పంపిణీ

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

బడి గంటల మోగే సమయం ఆసన్నమైంది. చిన్నారులు బుడి'బడి' అడుగులు బడివైపు వేసేందుకు సిద్ధమయ్యారు. పుస్తకాలు, బ్యాగులు, యూనిఫాం ఒకవైపు అయితే.. ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులకు అందించే మధ్యాహ్న బువ్వ విషయంలోనూ కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొంటోంది. విద్యార్థులకు సన్నబియ్యంతో రుచికరమైన అన్నం వండించి.. వడ్డిస్తామని చెప్పిన సర్కారు ఆ దిశగా ఏర్పాట్లు పూర్తి చేసింది. పాఠశాలల ప్రారంభం నుంచే మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన సన్నబియ్యాన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు జిల్లా పౌరసరఫరాలశాఖ పంపిణీ చేసింది.

గతంలో పౌరసరఫరాలశాఖ ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి డీలర్‌కు అక్కడినుంచి పాఠశాలలకు తరలించేవారు. ఈ క్రమంలో అక్రమార్కులు చేతివాటం చూపేవారు. ప్రస్తుతం నేరుగా ఎంఎల్ఎస్ పాయింట్లనుంచి పాఠశాలలకు తరలించారు. వీటిని 25 కిలోల సంచుల్లో క్యూఆర్ కోడ్‌తో కూడిన ట్యాగ్‌తో సరఫరా చేశారు. లారీలో పాఠశాలవద్దకు సన్నబియ్యం రాగానే ప్రధానోపాధ్యాయులకు సమాచారం ఇచ్చారు. ఆయన వచ్చి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఓటీపీ ఆధారంగా పాఠశాలకు కేటాయించిన కోటాను సిబ్బంది దిగుమతి చేశారు.

నిర్వాహకులకు శిక్షణ పూర్తి

జిల్లాలోని 733 మిడ్డే మీల్స్ పాఠశాలలకు 4879 బస్తాలు, 106 సంక్షేమ వసతిగృహాలకు 4621 బస్తాలు, 537 మిడ్డేమీల్స్-ఎన్‌జీఓ ఆర్గనైజేషన్స్‌కు 5795బస్తాలు ఇలా మొత్తం 15,295 బియ్యం బస్తాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఒక్కో బస్తా 25కిలోలు ఉంటుందని జేసీ రాహుల్ మీనా తెలిపారు. ఇప్పటికే మధ్యాహ్న భోజనం వండే నిర్వాహకులకు మండలాల స్థాయిలో శిక్షణ కూడా పూర్తి చేశారు. శుభ్రమైన పద్ధతుల్లో సన్నబియ్యంతో ఎలా వంట చేయాలి.. పోషక విలువలు పాడవకుండా ఏం చేయాలి.. వంట ప్రదేశంలో ప్రమాదాలు ఎదురైతే వాటిని ఎలా ఎదుర్కోవాలనే విషయాలపై శిక్షణ ఇచ్చారు.

25కిలోల ప్యాకింగ్ రూపంలో సరఫరా

మధ్యాహ్న భోజనం పథకం కింద పాఠశాలలు, హాస్టళ్లకు నేరుగా 25కిలోల ప్యాకెట్ రూపంలో నాణ్యమైన బియ్యాన్ని నేరుగా పంపిణీ చేశాం. జిల్లాలోని తునిలోని ప్యాకింగ్ యూనిట్ వద్ద ఈ రైస్ బ్యాగ్‌లు ప్యాకింగ్ చేయించి వాటికి క్యూఆర్ కోడ్ కలిగిన సీల్ ట్యాగ్‌లు అమర్చి ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లు, ఇతర సంక్షేమ సంస్థలకు సరఫరా చేశాం.

-రాహుల్ మీనా, జాయింట్‌కలెక్టర్

ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం
గురువారం
● 12 జూన్ 2025

కౌన్సెలింగ్

పసికందులకు ఎలాంటి ఘనాహారం?

Q A

డాక్టర్! మా బాబుకు ఐదో నెల. ఆరో నెల నుంచి ఘనాహారం మొదలుపెట్టాలని అనుకుంటున్నాం. బిడ్డకు ఏడాది వయసొచ్చేవరకూ ఎలాంటి ఆహారం అందించాలో వివరించగలరు? - ఓ సోదరి, హైదరాబాద్

ఆరో నెల నుంచి సాధారణంగా అన్నంలో పప్పు, నెయ్యి కలిపి తినిపించడం మొదలు పెడతాం! కానీ వీటి ద్వారా బిడ్డకు అందే పోషకాలు అతి స్వల్పం. కాబట్టి....

- పప్పుధాన్యాలు, అన్ని రకాల కూరగాయలు, పులుపు లేని పళ్ల తినిపించాలి. రుచి కోసం చాలా పరిమితంగా నెయ్యి వాడొచ్చు. లేదంటే ఏదైనా వెజిటబుల్ ఆయిల్ అయినా అన్నంలో కలిపి పెట్టొచ్చు.
- ఉప్పు, తీపి... ఈ రెండూ రుచిని పెంచే మాట నిజమే అయినా, పసికందులకు వీటిని అలవాటు చేయకూడదు. వీటికి బదులుగా రుచి కోసం పసుపు, దాల్చిన చెక్క, యాలకులు, సోంపు, అల్లం, వెల్లుల్లి పేస్ట్, జీలకర్ర, ధనియాల పొడులను వంటకాల్లో కలిపి తినిపిస్తే పిల్లలు ఇష్టంగా తింటారు.
- తీపి పెట్టాలనుకుంటే తగు మాత్రంగా బెల్లం వాడొచ్చు. నీళ్ల తాగడానికి ఇష్టపడకపోతే బెల్లం లేదా పళ్ల ముక్కలు వేసి తాగించవచ్చు.
- తొమ్మిదో నెల నుంచి గుడ్డు పచ్చసొన తినిపించవచ్చు.
- ఉడికించే ఆహారం మెత్తగా ఉండాలి.
- ప్రతి పూటా అన్నమే తినిపించాలని లేదు. అన్నం బదులు కూరగాయ ముక్కలను తగుపాళ్లలో మసాలాలు జోడించి తినిపించవచ్చు. ఉడికించి, చిదిమిన పళ్ల ముక్కలు తినిపించవచ్చు.



- పెద్దలతో సమానంగా పిల్లలూ మూడు పూటలు తినాలి అనుకుంటే పొరపాటు. ఒకేసారి ఎక్కువ పరిమాణాల్లో పిల్లలు తినలేకపోతే, అదే పరిమాణాన్ని 6 భాగాలుగా వేర్వేరు సమయాల్లో తినిపించవచ్చు.
- సెరెలాక్ లాంటి ప్రత్యామ్నాయ మిల్క్ ఫుడ్స్ ప్రయాణాల్లో, ఇంటి భోజనం వండలేని సమయాల్లో మాత్రమే ఇవ్వాలి. దీన్లో చక్కెర కలపకూడదు.

ఇవి కూడదు...

పిల్లలకు తినిపించకూడని పదార్థాలు కూడా ఉన్నాయి. అవేంటంటే...

- అలర్జీ తలెత్తకుండా ఉండడం కోసం కొత్తగా ఏ రెండు కొత్త పదార్థాలను కలిపి తినిపించకూడదు. ఒకదాని తర్వాత మరొకటిగానే రుచి అలవాటు చేయాలి.
- ఈ వయసు పిల్లలకు నట్స్ నుంచి అలర్జీ లాంటి ఇబ్బందులు తలెత్తవచ్చు. కాబట్టి వేరుశనగ, బాదం, జీడిపప్పు లాంటివి పొడి రూపంలో కూడా తినిపించకూడదు.
- సంవత్సరం లోపు పిల్లలకు తేనె, ఉప్పు, చక్కెర తినిపించకపోవడమే మంచిది. తీయదనం కోసం బెల్లం వాడొచ్చు.
- బాస్మతి లాంటి పాలిష్ పట్టిన బియ్యం వాడకూడదు.
- ఐస్‌క్రీమ్‌లు, బిస్కెట్లు, చాక్లెట్లు, శీతల పానీయాలు, కొబ్బరి నీళ్ల ఇవ్వకూడదు. **- డాక్టర్ సుమతి,** పిడియాట్రిషియన్, హైదరాబాద్

అభిరుచి



అలనాటి అరుదైన నటి సూర్యకాంతం. పాత్ర ఏదైనా పరకాయ ప్రవేశం చేసి... మరెవరికీ సాధ్యంకాదన్న రీతిలో అభినయించి... తెలుగు తెరపై తనదైన ముద్ర వేశారు. ఇది దశాబ్దాల కిందటి కథ మళ్లీ ఇప్పుడు ఆ నట విన్యాసాన్ని అనుకరించి... సూర్యకాంతాన్ని మరిపించి... తెలుగు ప్రేక్షకులను మురిపిస్తోంది... మంజూష ముక్కవిల్లి. వెండితెరపై నాటి అపురూప సన్నివేశాలను ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో పండించి... టాలీవుడ్ తారల ప్రశంసలు సైతం అందుకున్న మంజూషతో 'నవ్య' ముచ్చట్లు.

అచ్చం సూర్యకాంతంలా!

"ఒక అభిరుచి... చిన్నప్పుడే నాలో బలంగా నాటుకుపోయింది. అది మరేదో కాదు... నటించాలన్న తపన. నాకు తెలియకుండానే నాలోని నటుణ్ణి బయటకు తీసే ప్రయత్నం ఎప్పటికప్పుడూ చేస్తూనే ఉన్నాను. బడికి వెళ్లే రోజుల్లో... కాలేజీలో చదివే సమయంలో... అవకాశం దొరికినప్పుడల్లా అలనాటి మేటి తారల్లా అభినయిస్తూ వస్తున్నాను. నటులే కాదు... ఇంట్లోవాళ్లు, సన్నిహితులను అనుకరించడం కూడా నాకు ఒక అలవాటుగా మారిపోయింది. అమ్మమ్మలు, బామ్మలు, తాతయ్యలు... ఇలా పెద్దవాళ్ల హావభావాలను సరదాగా నాలో పలికిస్తుండేదాన్ని. దాంతోపాటు పాటలు పాడేదాన్ని, డ్యాన్స్ చేసేదాన్ని. చూసినవాళ్లందరూ బాగా ఆస్వాదించేవారు. అభినందించేవారు. వారి పొగడ్తలు నాకు మరింత ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చేవి. అలా మొదలైంది నా ఈ ప్రయాణం. మా ఊరు భద్రాచలం. నేను అక్కడే పుట్టి పెరిగాను. 2010లో హైదరాబాద్‌లో ఎంబీయే పూర్తయింది.

ఉద్యోగం... పెళ్లి...

డిగ్రీ అవ్వగానే ఓ ఆంగ్ల పత్రికలో ఏడాదిన్నర సేల్స్ మార్కెటింగ్ విభాగంలో పని చేశాను. తరువాత ఆరేళ్ల రేడియో సిటీలో ఉద్యోగం. అక్కడ మార్కెటింగ్‌తో పాటు ప్రకటనలకు వాయిస్ ఓవర్ ఇచ్చేదాన్ని. అదే సమయంలో నాకు పెళ్లయింది. మావారు సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నారు. తన ఉద్యోగ నిమిత్తం ఫ్రాన్స్‌కు వెళ్లాం. కొన్నాళ్లకు తిరిగి భారత్‌కు వచ్చేశాం. ఆయనకు మంచి ఉద్యోగ అవకాశం రావడంతో 2021లో అమెరికాకు పయనమయ్యాం. ప్రస్తుతం ఇక్కడే నివాసం.

అమెరికా వచ్చాక...

మొదటి నుంచీ అందర్నీ అనుకరించడంవల్ల క్రమంగా నా ఆసక్తి నటన వైపు మళ్లింది. అమెరికా వచ్చాక అనిపించింది... ఒక ప్రయత్నం చేద్దామని. ఒకప్పుడంటే సినిమాలు, టీవీలు మినహా వేరే అవకాశాలు ఉండేవి కావు. కానీ ఇప్పుడు సామాజిక మాధ్యమాల వల్ల మన ప్రతిభ ప్రపంచానికి చూపడానికి అనువైన ఒక చక్కని వేదిక అందుబాటులో ఉంది కదా. దాని ద్వారా నాలోని నటిని సంతృప్తి పరచాలని అనుకున్నా. చిన్నప్పటి నుంచీ ఇమిటేట్ చేస్తున్నాను కాబట్టి... కంటెంట్ కూడా దానికి సంబంధించే పెట్టాలనుకున్నా. అలా మూడేళ్ల కిందట ఇన్‌స్టాగ్రామ్‌లో నా పేరు మీదనే ఒక చానల్ ప్రారంభించాను.

మధుర జ్ఞాపకాలెన్నో...



ప్రముఖ నటుడు హర్షవర్ధన్ గారు ఒక ఇంటర్వ్యూలో నా గురించి ప్రత్యేకంగా చెప్పారు. సూర్యకాంతంలా బాగా నటిస్తున్నానని. ఆ వీడియో ఎవరో నాకు పంపించారు. చూసి ఆశ్చర్యపోయాను. ఆయనతో నాకు పరిచయం లేదు. ఒక మెసేజ్ కూడా పంపారు... 'ఆ బాడీ లాంగ్వేజ్, ఆ వాయిస్ అనుకరణ అంత సులువు కాదు. కానీ మీరు సూర్యకాంతంలా అతికినట్టు చేస్తున్నారు. నేను మీకు పెద్ద అభిమానిని. మా కుటుంబం అంతా కూర్చొని మీ వీడియోలు చూస్తాం' అని. అలాగే సంగీత దర్శకుడు తమన్ తన ఇన్‌స్టా స్టోరీలో నా వీడియోలు షేర్ చేశారు. చార్మి, అవసరాల శ్రీనివాస్, నందినీరెడ్డి లాంటి పరిశ్రమ ప్రముఖులు అభినందన మెసేజ్‌లు పంపడమే కాదు, వాటిని ఇతర సామాజిక మాధ్యమాల్లో పంచుకొంటున్నారు కూడా. కొంత మంది అసిస్టెంట్ డైరెక్టర్‌లు, సినిమాటోగ్రాఫర్‌లు 'అవకాశం వస్తే సినిమాల్లో నటిస్తారా' అని అడుగుతున్నారు. తప్పకుండా చేస్తానని వారికి చెప్పాను. నా లక్ష్యం కూడా అదే.

నిర్మలమ్మ గారి రీల్‌తో...

చదువుకొనే రోజుల్లో డ్రామా, డ్యాన్స్ ప్రదర్శనలు ఇచ్చేదాన్ని. కాలేజీలోనే కాదు... బయటి వేదికలపై కూడా. కానీ ఎవరి దగ్గరా శిక్షణ తీసుకోలేదు. అన్నీ నాకు నేను చూసి నేర్చుకున్నవే. ఇన్‌స్టాలో చిన్న చిన్న వీడియోలు చేసి పెట్టాను కానీ... వాటికి అంత గుర్తింపు రాలేదు. 'శ్రీ కనకమహాలక్ష్మి రికార్డింగ్ డ్యాన్స్ ట్రూప్' చిత్రంలో నిర్మలమ్మ గారు నటించిన కోడి సన్నివేశం ఒకటి ఉంటుంది. ఆ బిట్ నేను చేశాను. దానికి మంచి స్పందన వచ్చింది. లక్షల మంది వీక్షించారు. అంతకు మించి షేర్ చేశారు. నాకు మంచి గుర్తింపు తెచ్చింది. ఆ ఉత్సాహంతో సూర్యకాంతం గారిని అనుకరించే ధైర్యం చేశా.

'ఏంటి నేను ఇంత లావున్నానా'...

అయితే నాకు బాగా పేరు వచ్చింది మాత్రం సూర్యకాంతం గారి వీడియోతో. రేలంగి గారితో కలిసి ఆమె నటించిన 'ఏంటి నేను ఇంత లావున్నానా' సన్నివేశం ఒకటి ప్రయత్నించాను. ఆ రీల్‌కు ఊహించనంత స్పందన లభించింది. సామాజిక మాధ్యమాల్లో తెగ చక్కర్లు కొట్టింది. నాకు బాగా పేరు వచ్చింది. ఇక అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఏ వీడియో పెట్టినా లక్షల్లో వ్యూస్. తరువాత ఛాయాదేవి గారిని అనుకరించాను. వాటికీ విపరీతమైన ఆదరణ లభించింది. వాస్తవానికి ఆ సలహా ఇచ్చింది రఘు కుంచె గారు. 'మీరు ఛాయాదేవి గారి పాత్రలు కూడా ప్రయత్నించండి. బాగా చేస్తారు' అన్నారు. ఆయన చెప్పాకే ఆవిడవి మొదలుపెట్టాను.

ఐదు వందలకు పైనే...

ఇప్పటివరకు నేను ఐదు వందలకు పైగా వీడియోలు చేశాను. ఇన్‌స్టాలో లక్షన్నర మంది సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. అత్యధికంగా చూసిన వీడియో సూర్యకాంతం గారిది. దానికి వ్యూస్ రెండు కోట్లు దాటాయి. ఆ తరువాత వరుసలో బ్రహ్మానందం, నిర్మలమ్మ, ఛాయాదేవి గారి వీడియోలు. అన్నీ నా మొబైల్ ఫోన్‌తోనే తీస్తాను. ముందుగా సన్నివేశం ఏంటనేది నిర్ణయించుకొని, ఓ అరగంట సాధన చేసి, నటిస్తాను. ఎడిటింగ్ లాంటివన్నీ నేనే చూసుకొంటాను. ఒక్కో వీడియోకు సగటున ఐదు లక్షల వ్యూస్ వస్తాయి. కాస్ట్యూమ్స్ ఇంట్లో ఉన్నవాటితోనే సరిపెడుతుంటా. అవి కుదరకపోతే షాపింగ్ చేస్తాను. కొన్ని భారత్ నుంచి కూడా తెప్పిస్తుంటాను. ఇక్కడ ఒక్కటే చెప్పదలుచుకున్నాను... సామాజిక మాధ్యమాలవల్ల ప్రతికూలతలు, అలాగే అనుకూలతలు కూడా ఉన్నాయి. దాన్ని మనం ఎలా ఉపయోగించుకొంటామనేది ముఖ్యం. ఒకప్పుడు నేరుగా వెళ్లి వేషాలు అడగాలంటే భయపడేదాన్ని. కానీ రీల్స్ వల్ల నాకు ఆ భయం పోయింది. నన్ను నేను ప్రపంచానికి పరిచయం చేసుకోగలిగాను. ఇది నాకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని ఇస్తోంది. కాస్త గర్వంగానూ అనిపిస్తుంది."

● హనుమా

అదే నా బలం...

నేను చిన్నప్పటి నుంచీ సూర్యకాంతం, నిర్మలమ్మ సినిమాలు ఆసక్తిగా చూసేదాన్ని. దాంతో వాళ్ల నటన మీద కొంత అవగాహన వచ్చింది. ప్రత్యేకించి సూర్యకాంతాన్ని అనుకరించడం చాలా కష్టమనేది చాలామంది చెప్పే మాట. ఆవిడ డైలాగ్ డెలివరీ వేగంగా సాగిపోతుంది. డైలాగ్‌కు డైలాగ్‌కు మధ్య విరామం ఉండదు. నటనలో, మాటలో ఫోర్స్ ఉంటుంది. కానీ ఏదీ తెచ్చిపెట్టుకున్నట్టు కాకుండా, ఎంతో సహజంగా అనిపిస్తుంది. ఇంకో ప్రత్యేకత ఏంటంటే... నిలుచున్న మనిషి నిలుచున్నట్టే, కదలకుండా డైలాగులు చెప్పేస్తారు. అలా మా ఇంట్లో నాయనమ్మలు, అమ్మమ్మలను చూసేదాన్ని. వాళ్లను అనుకరించడంవల్ల ఇప్పుడు నేను ఇంత బాగా చేయగలుగుతున్నాను. కాంచన, భానుమతి, బ్రహ్మానందం, కోవై సరళ, ఆమని, సౌందర్య తదితరులని కూడా అనుకరిస్తుంటాను. ఎవరినైనా చూస్తే వారి హావభావాలను వెంటనే పట్టేయగలను. అదే నా బలం.

చెద పురుగులు పట్టాయా?

కంప్యూటర్ టేబుల్, డైనింగ్ టేబుల్ వద్ద కలరా వుండలు ఉంచితే చెద పురుగులు చేరవు.

మన ఇంట్లో చెక్క అల్మారాలు, మంచాలు, తలుపులకు చెద పురుగులు పడుతూ ఉంటాయి. ఎంతో ఖరీదైన చెక్కను తెచ్చి ఇష్టంగా చేయించుకున్న అరలతో సహా పుస్తకాలు, దుస్తులను కూడా ఇవి పాడుచేస్తుంటాయి. ఒకసారి చేరితే వీటిని వదిలించుకోవడం చాలా కష్టం. రసాయనాలతో కూడిన స్ప్రేలకు బదులు కొన్ని ఇంటి చిట్కాలు ఉపయోగించి కొంతమేరకు వీటి బెడదను తగ్గించుకోవచ్చు.

- చెద పురుగులను నివారించడంలో కర్పూరం పొడి ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇవి ఎక్కువగా చేరే మంచాలు, తలుపులు, కిటికీలు, అరల మూలల్లో సందుల్లో కర్పూరం పొడిని చల్లితే రెండు రోజుల్లో మంచి ఫలితం కనిపిస్తుంది.
- ముదురు వేపాకులను తెచ్చి ఎండబెట్టి మెత్తని పొడిలా చేయాలి. ఈ పొడిని గది మూలల్లో, అరల్లో, చెక్క సమాన్ల మీద చల్లితే వారం రోజుల్లో చెద పురుగులన్నీ చనిపోతాయి.
- పుస్తకాలు, దుస్తులు భద్రపరచుకునే చెక్క బీరువాల్లో;
- చెదపురుగులు ఉన్నాయన్న అనుమానం వచ్చిన ప్రదేశాల్లో చిటికెడు నల్ల జీలకర్ర ఉంచినా మంచి ఫలితం కనిపిస్తుంది.
- మంచాలు, సోఫాలు, టేబుళ్ల, కుర్చీల మీద కొద్దిగా వెనిగర్ చిలకరిస్తే ప్రయోజనం ఉంటుంది.
- ఇంట్లో ఉండే సామాన్లు, పుస్తకాలను ఎక్కువకాలం ఒకేచోట ఉంచకుండా కనీసం ఆర్నెల్లకోసారి కదిలిస్తూ ప్రదేశాలు మారుస్తూ ఉంటే చెదలు చేరవు.



లీచీ.. ఔషధ గుణాలెన్నో

ఎర్రగా చూడగానే తినేయాలనిపించే లీచీ పండు వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుందాం..



- లీచీల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తికి ఊతమిస్తుంది.
- ఈ పళ్లలోని ఫైబర్ అజీర్తి, మలబద్ధకం సమస్యలను దూరం చేస్తుంది.
- లీచీల్లో నీటి శాతం ఎక్కువ. కాబట్టి డీహైడ్రేషన్ ముప్పు తప్పుతుంది.
- లిచి పళ్లలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె సమస్యలను ఇది దరిచేరనీయదు.
- లీచీల్లో క్యాలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు నియంత్రణకు ఈ పండ్లు బాగా ఉపయోగపడతాయి.
- ఇందులోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

వంటగది శుభ్రం ఇలా..

అద్దంలా మెరిసే వంటగది అహ్లాదకరంగా ఉంటుంది. వంటగది పరిశుభ్రంగా లేకపోతే క్రిమి కీటకాలు చేరడమే కాకుండా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. వంట చేసేటప్పుడు చికాకుగా అనిపిస్తుంటుంది. కాబట్టి ఇంట్లో దొరికే వస్తువులతో సులువుగా వంటగదిని ఎలా శుభ్రం చేసుకోవాలో తెలుసుకుందాం...

- వంట చేసేటప్పుడు వెలువడే పొగ, ఆవిరి వల్ల స్టవ్ వెనక గోడపై అమర్చిన టైల్స్ మీద జిడ్డు చేరుతూ ఉంటుంది. ఒక్కోసారి పసుపు, కారం, మసాలాల మరకలు కూడా పడుతుంటాయి. అలాంటప్పుడు ఒక గిన్నెలో నాలుగు చెంచాల నిమ్మరసం, రెండు చెంచాల బేకింగ్ సోడా వేసి పేస్టులా కలపాలి. ఈ మిశ్రమాన్ని టైల్స్ మీద రాసి రెండు నిమిషాల తరవాత స్క్రబ్బర్ లేదా స్పాంజ్‌తో రుద్దాలి. తరవాత గోరువెచ్చని నీళ్లతో కడిగేస్తే టైల్స్ చక్కగా శుభ్రమవుతాయి. వంట పూర్తయిన వెంటనే టిష్యూ పేపర్‌తో టైల్స్‌ని తుడిచేస్తే ఏ సమస్యా ఉండదు.



- వంట చేస్తున్నప్పుడు స్టవ్ కింద, దాని చుట్టూ కూడా ఆహార పదార్థాలు చింది పడుతూ ఉంటాయి. వంట పూర్తయిన తరవాత వీటిని పలుచని గుడ్డతో శుభ్రంగా తుడవాలి. రెండు గ్లాసుల గోరువెచ్చని నీళ్లలో ఒక చెంచా ఉప్పు, రెండు చెంచాల వెనిగర్ లేదా లిక్విడ్ సోప్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని గట్టు మీద చల్లి పది నిమిషాలు ఉంచాలి. తరవాత వేడినీళ్ల పోసి కడిగేస్తే గట్టు పూర్తిగా శుభ్రపడుతుంది. ఇదేవిధంగా స్టవ్‌ని కూడా శుభ్రం చేయవచ్చు.
- వంటగదిలో ఉండే ట్యూబ్‌లైట్, ఎగ్జాస్ట్ ఫ్యాన్, స్విచ్ బోర్డులతోపాటు కిటికీ ఊచలు, తలుపులు కూడా జిడ్డు పట్టి దుమ్ము, ధూళితో నిండుతుంటాయి. అలాంటప్పుడు సర్ఫ్ లేదా లిక్విడ్ సోప్ కలిపిన నీళ్లలో ముంచి గట్టిగా పిండిన స్పాంజ్‌తో వీటిని తుడిచేస్తే సరిపోతుంది.
- అటకమీద, అరల్లో తరచూ బూజు పడుతూ ఉంటుంది. దీన్ని మెత్తని చీపురు లేదా వ్యాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయాలి. అరల మూలల్లో కర్పూరం బిళ్లలు, లవంగాలు, వేపాకుల్లో ఒకటి ఉంచితే బొద్దింకలు చేరవు.
- వంటగదిలో నేలను ప్రతిరోజూ ఉప్పునీటితో తుడవాలి. పాత్రలు కడిగే సింక్‌లో కొన్ని వేడి నీళ్ల పోసి బ్రష్‌తో రుద్ది శుభ్రం చేయాలి.

స్ఫూర్తి



డైవింగ్ సంచలనం

ఎలాంటి పరికరాలు లేకుండా ఊపిరి బిగపట్టి లోతైన నీళ్లలోకి డైవ్ చేయడమే ఫ్రీ డైవింగ్. ఎంతో కష్టమైన, క్లిష్టమైన ఈ క్రీడలో పైచేయి సాధించడమే కాకుండా, ఏకంగా తొమ్మిది జాతీయ రికార్డులను నెలకొల్పారు చెన్నైకి చెందిన 32 ఏళ్ల అర్చన శంకర నారాయణన్. ఈ మహిళా డైవర్ గురించిన ఆసక్తికరమైన విశేషాలివి.

ఆరేళ్ల కిందట... కొత్త సంవత్సర వేడుకల కోసం అండమాన్‌కు వెళ్లినప్పుడు, అర్చనకు మొదటిసారిగా డైవింగ్ చేసే అవకాశం దొరికింది. అలా జీవితంలో మొదటిసారిగా స్కూబా డైవింగ్ చేశారామె. ఆ అనుభవం గురించి వివరిస్తూ... "నాకా అనుభవం ఎంతో బాగా నచ్చింది. నీటి అడుగున దాగి ఉండే అద్భుతమైన ప్రపంచాన్ని నేనప్పుడు మొదటిసారిగా చూడగలిగాను. సముద్రంతో తక్షణ అనుబంధం ఏర్పడిపోయిన భావనకు లోనయ్యాను. నీటి ప్రపంచంలో నెలకొని ఉండే ప్రశాంతత, నిశ్శబ్దం నన్నెంతో అబ్బురపరిచాయి. అలా మొదటి అనుభవంతోనే డైవింగ్‌కు ఎంతో దగ్గరైపోయాను. నా భవిష్యత్తు డైవింగ్‌తో ముడిపడి ఉందని అనిపించింది. కానీ అప్పటికే న్యాయవాద వృత్తిలో ఉన్నాను. కాబట్టి డైవింగ్ పట్ల ఏర్పడిన మక్కువను నా తల్లితండ్రులు అర్థం చేసుకోలేకపోయారు. అది ప్రాణాంతకమైన క్రీడ కాబట్టి వాళ్లు బాగా భయపడిపోయారు. మాది సంప్రదాయ తమిళ కుటుంబం. న్యాయవాద వృత్తిని వదిలేసి, ప్రాణాంతకమైన డైవింగ్‌లో కొనసాగాలనే నా కోరికను మొదట్లో వ్యతిరేకించిన తల్లితండ్రులు చివరకు అర్థం చేసుకుని ప్రోత్సహించారు. ఇప్పుడు నన్ను చూసి గర్వపడుతున్నారు" అంటూ తన డైవింగ్ ప్రయాణాన్ని వివరిస్తున్నారు అర్చన.

ఫ్రీడైవింగ్... అంత సులువు కాదు

నీళ్ల అడుగుకి డైవ్ చేయడం, సులభతరమైన క్రీడలాగే అనిపించవచ్చు. కానీ నీళ్లలో లోతుకు ప్రయాణించేకొద్దీ నీటి ఒత్తిడి పెరిగిపోతుంది. ఆక్సిజన్ మోతాదులు తగ్గిపోతాయి. దాంతో మెదడుకు సరిపడా ఆక్సిజన్ అందక స్పృహ కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఊపిరితిత్తుల మీద ఒత్తిడి పెరిగి, అవి కుంచించుకుపోతాయి. నీటి ఒత్తిడిలో చోటుచేసుకునే మార్పుల వల్ల కళ్లు, చెవులు, సైనస్‌లు, ఊపిరితిత్తులకు గాయలయ్యే అవకాశాలుంటాయి. లోతుకు చేరుకున్న తర్వాత అంతే వేగంగా నీళ్ల పైకి చేరుకునే వీలుండదు. అలా లోతు నుంచి వేగంగా నీటి పైకి ప్రయాణిస్తే, రక్తంలో నైట్రోజన్ బుడగలు ఏర్పడి, డీకంప్రెషన్ సిక్‌నెస్‌కు గురవుతారు.

లోతులన్నీ నెగ్గి...

అర్చన తాజాగా ఫిలిప్పైన్స్‌లో జరిగిన రెండు ప్రధాన అంతర్జాతీయ పోటీల్లో ఆరు కొత్త జాతీయ రికార్డులను నెలకొల్పారు. ఈ చెన్నై యువతి, రెండు అంతర్జాతీయ పోటీల్లో ఆరు జాతీయ రికార్డులను బద్దలు కొట్టడంతో పాటు, 35 మీటర్ల జాతీయ రికార్డును నెలకొల్పి, 42 మీటర్ల ఫ్రీడైవింగ్ తో స్వీయ వ్యక్తిగత ప్రతిభను కనబరచడం విశేషం. ఇలా ఏడాది వ్యవధిలో తొమ్మిది రికార్డులను నెలకొల్పిన తొలి భారతీయ మహిళా ఫ్రీడైవర్‌గా చరిత్ర సృష్టించారు. ఫ్రీడైవింగ్ ఊపిరిని బిగపట్టే క్రీడ. ఈ క్రీడలో పాల్గొనే క్రీడాకారులు ఎలాంటి శ్వాస పరికరాలు లేకుండా, నీటి అడుగున వీలైనంత లోతుకు ఫ్రీడైవింగ్ చేస్తూ ఉంటారు. అర్చన, గత నెలలో ఫిలిప్పైన్స్‌లోని మబినిలో జరిగిన ఎఐడిఎ మబిని డెప్త్ క్వెస్ట్‌లో పాల్గొని, తన రికార్డును బద్దలు కొట్టడంతో పాటు నాలుగు జాతీయ రికార్డులతో తన అసమానమైన ప్రతిభను చాటుకున్నారు. అనంతరం ఫిలిప్పీన్స్ పాంగ్లోలో జరిగిన హగ్ కప్ పోటీల్లో, మరొక సొంత రికార్డుతో పాటు, రెండు జాతీయ రికార్డులను నెలకొల్పారు. ఇలా ఇప్పటివరకూ అర్చన, కాన్‌స్టెంట్ వెయిట్, కాన్‌స్టెంట్ వెయిట్ బై ఫిన్స్, కాన్‌స్టెంట్ వెయిట్ నో ఫిన్స్, ఫ్రీ ఇమ్మర్షన్... ఇలా ఈ క్రీడలోని నాలుగు డెప్త్ విభాగాల్లో జాతీయ రికార్డులను సాధించి భారత దేశ సత్తాను చాటారు.

మక్కువతో మధించి...

ఆ ప్రయాణంలో భాగంగా మొదట బహిరంగ జలాల స్కూబా అడ్వాన్స్‌డ్ సర్టిఫికేషన్‌ను పొంది, రెస్క్యూ డైవర్‌గా మారారు. ఆ తర్వాత, ఎటువంటి ఆక్సిజన్ ఆసరా లేకుండా ఫ్రీడైవింగ్ చేసే భారత దేశానికి చెందిన శుభమ్ పాండే వీడియోలు చూసి అతని నుంచి ఎంతో ప్రేరణ పొందారు. ఆ సందర్భం గురించి మాట్లాడుతూ... "నన్నీ క్రీడ విపరీతంగా ఆకర్షించింది. కేవలం రెస్క్యూ డైవర్‌గా స్థిరపడిపోకుండా, ఈ క్రీడలో మరింత పరిణతి సాధించాలని అనుకున్నాను. శుభమ్ వీడియోలు చూసిన తర్వాత, అతని దగ్గర శిక్షణ పొందాలని అనిపించింది. దాంతో బాలి వెళ్లి, భారతీయ అగ్ర ఫ్రీడైవింగ్ శిక్షకుల్లో ఒకడైన శుభమ్ దగ్గర శిక్షణ తీసుకున్నాను. ఆ తర్వాత, ఆసియాలోని సుప్రసిద్ధ ఫ్రీడైవింగ్ స్కూల్, అప్నియా బాలిలో కూడా శిక్షణ పొందాను" అంటూ చెప్పుకొచ్చారు అర్చన. శిక్షణలో భాగంగా ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవడం కోసం విజువలైజేషన్, బ్రెత్‌వర్క్, ధ్యానం... సాధన చేశారామె. డయాఫ్రమ్ బ్రీదింగ్ లాంటి శ్వాస నైపుణ్యాలను సాధన చేయడం ద్వారా డైవింగ్ నైపుణ్యాన్ని పెంచుకోవడంతో పాటు, మహాసముద్రంలో ఆత్మవిశ్వాసంతో డైవింగ్ చేయగలిగే సామర్థ్యం కూడా పెరిగిందని అంటున్నారామె. అలాగే థాయిల్యాండ్‌లోని కొ టావోలో క్రైజెన్ ఫ్రీడైవింగ్‌లో కూడా అర్చన శిక్షణ తీసుకున్నారు. ఫ్రీడైవింగ్ ప్రపంచ రికార్డులు, 100 మీటర్లను అధిగమించాయి కాబట్టి భారతదేశ డైవర్లు ఈ క్రీడలో పైచేయి సాధించడానికి కఠోర శిక్షణ పొందడం అవసరమని గ్రహించిన అర్చన, ప్రస్తుతం తన శిక్షణ తీవ్రతను పెంచారు. "ఆగస్టు 1 నుంచి 3 వరకు, ఇండోనేషియాలోని, నార్త్ సులవేసిలో జరగబోయే మనాడొ డెప్త్ కాంపిటీషన్‌లో నెగ్గడం కోసం, శుభమ్ పాండేతో కలిసి ఇండోనేషియాలోని అమెద్‌లో శిక్షణ తీసుకుంటున్నాను" అంటూ చెప్పుకొస్తున్నారు.

ప్రియుడితో కలిసి... భర్తను హతమార్చిన భార్య

● తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులో ఘటన ● కేసు నమోదు చేసిన పోలీసులు

బిక్కవోలు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): భర్తను భార్య తన ప్రియుడితో కలసి హత్య చేసిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు జగనన్న కాలనీలో జరిగింది. అనపర్తి సీఐ సుమంత్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బిక్కవోలుకు చెందిన కెంగం శ్రీను (42)కు, అదే గ్రామానికి చెందిన దేవితో 20ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వారు గ్రామంలోని అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నారు. శ్రీను కూలీ పనులు చేసుకుంటూ మద్యానికి బానిసై రోజు మద్యం తాగి వచ్చి దేవిని హింసించేవాడు. దీంతో ఆమె ఒక వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగించింది. శ్రీనుపై విరక్తి చెందిన దేవి ప్రియుడితో కలిసి మంగళవారం అర్ధరాత్రి మద్యంమత్తులో ఉన్న శ్రీను తలవెనుక, ముఖంపై గాయపరచి హతమార్చింది. కొట్టిన దెబ్బల కారణంగా శ్రీను చనిపోయాడని, తన కోడలు మరొకరు కలసి చంపేశారంటూ మృతుడి తల్లి సరస్వతి ఫిర్యాదు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా శ్రీను ముఖంపై, తల వెనుక గాయాలున్నాయని, ఇద్దరు కలిసి కొట్టి చంపినట్టుగా భావిస్తూ కేసు నమోదు చేశామని సీఐ పేర్కొన్నారు. దేవీ, ఆమె ప్రియుడు పరారీలో ఉన్నారన్నారు. రాజమహేంద్రవరం ఈస్ట్‌జోన్ డీఎస్పీ బి.విద్య సంఘటనా స్థలాన్ని పరిశీలించి శ్రీను తల్లి నుంచి వివరాలు సేకరించారు. క్లూస్ టీమ్ ఆధారాలు తీసుకున్నారు. మృతదేహాన్ని అనపర్తి ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. బిక్కవోలు ఎస్ఐ వి.రవిచంద్రకుమార్ ఉన్నారు.


శ్రీను మృతదేహం

వాసాలతిప్పలో జస్వంత్ మృతదేహం లభ్యం

ఉప్పలగుప్తం, జూన్ 11(ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా ఎస్.యానాం బీచ్‌లో మంగళవారం ఇద్దరు యువకులు స్నానానికి దిగి గల్లంతైన సంగతి తెలిసిందే. వీరిలో అంబాజీపేట మండలం మాచవరానికి చెందిన యాళ్ల హరికిశోర్ మృతదేహం దొరికింది. కాగా అయినవిల్లి మండలం నేదునూరుకు చెందిన ఇసుకపట్ల జస్వంత్(19) మృతదేహం బుధవారం వాసాలతిప్ప ఓఎన్జీసీ సైట్ సమీపంలో లభ్యమైనట్టు ఎస్ఐ సీహెచ్.రాజేష్ తెలిపారు. తహశీల్దార్ వాసా వీఎస్ దివాకర్ రెవెన్యూ సిబ్బందితో కలిసి వాసాలతిప్పలో జస్వంత్ మృతదేహాన్ని పరిశీలించారు. సమీపంలో ఉన్న తండ్రి వెంకటరమణకు చూపించి పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు.


జస్వంత్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ దివాకర్, ఎస్ఐ రాజేష్


జస్వంత్ ఫైల్‌ఫొటో

జేఎన్టీయూకేలో డైరెక్టరేట్ల మార్పు

జేఎన్టీయూకే, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): పరిపాలనా సంస్కరణల్లో భాగంగా కాకినాడ జేఎన్టీయూలో ఉన్న పలు డైరెక్టరేట్లను మార్పు చేస్తూ ఉపకులపతి సీఎస్ఆర్కే ప్రసాద్ ఆదేశాల మేరకు వర్శిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాథ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఐఎస్‌టీ డైరెక్టర్‌గా డాక్టర్ బీటీ కృష్ణ, ఐటీ, ఓఎల్, ఓడీఎల్‌కు సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె.సహదేవయ్య, అలూమ్ని ఇంటర్నేషనల్ రిలేషన్స్ డైరెక్టర్‌గా ఎ.స్వర్ణకుమారిని నియమించారు. అదేవిధంగా స్టూడెంట్ ఎఫైర్స్‌కు ప్రొఫెసర్ కృష్ణమోహన్‌ను, ఐక్యూఏసీ డైరెక్టర్‌గా కె.రవీంద్రను, అడ్మిషన్స్, సెట్స్‌కు రాము నియమితులయ్యారు. ఎస్ఐఐఐసీకి ఎ.గోపాలకృష్ణ, డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్‌గా ప్రొఫెసర్ జి.పద్మజారాణి, లీగల్‌మ్యాటర్స్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ బాలాజీ, అకడమిక్స్ డైరెక్టర్‌గా ఎంహెచ్ఎంకృష్ణప్రసాద్‌నునియమించారు.

ఆంజనేయస్వామి విగ్రహాన్ని బయటపడేసిన వ్యక్తి అరెస్ట్

రిమాండ్ విధింపు

తొండంగి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తొండంగి మండలం పెరుమాళ్ళపురం పంచాయితీ శివారు చింతకాయలపేటలో ఉన్న సీతారాముల ఆలయంలో ఉన్న ఆంజనేయస్వామి విగ్రహాన్ని బయటపడేసి నష్టం కలిగించిన వ్యక్తిని గుర్తించి అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. కొత్తపెరుమాళ్ళపురం గ్రామానికి చెందిన తిర్రి ప్రసాద్ (26) ఈ దుశ్చర్యకు పాల్పడినట్టు గుర్తించామన్నారు. మద్యం మత్తులో ఏమి చేస్తున్నాడో తెలియని పరిస్థితిలో ఆంజనేయ విగ్రహాన్ని బయటపడవేశాడన్నారు. బుధవారం ప్రసాద్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారన్నారు. ఇటువంటి చర్యలకు ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

బాబోయ్..భారీ వర్షం!

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గంటపాటు కురిసిన ఈ వర్షానికి హైటెక్ బస్టాండ్ మునిగింది. దీంతో వాహనదారులు బాబోయ్ అంటూ నీటిలో వాహనాలను తోసుకుంటూ, ఒకరికి ఒకరు సాయం చేసుకుంటూ వెళ్లారు.

రాజమహేంద్రవరంలో మునిగిన హైటెక్ బస్టాండ్



నీటిమయమైన హైటెక్ బస్టాండ్‌లో ఉండిపోయిన ప్రజలు




వర్షపు నీటిలో నుంచి చేతులు పట్టుకుని వస్తున్న ప్రజలు


నీటిలో పడకుండా భుజాలపై తరలిస్తూ..


వర్షం నీటిలో కారు

నేటి నుంచి 'ఎరెవ్నా 4.0'

జీజీహెచ్(కాకినాడ) జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రంగరాయ వైద్య కళాశాల, ఫార్మకాలజీ లెక్చర్ గ్యాలరీలో ఎరెవ్నా 4.0 సదస్సు గురువారం ప్రారంభంకానుంది. 3 రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు అతిథులుగా డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ చంద్రశేఖర్ డీఎంఈ డాక్టర్ రఘునందన్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి హాజరుకానున్నారు. ఈ సదస్సు ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో జరగనుంది. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వైద్యులు, వైద్య విద్యార్థులు హాజరుకానున్నారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల నైపుణ్యతను మరింత మెరుగుపర్చే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సదస్సులో వర్క్‌షాపులు, పేపర్ ప్రజంటేషన్‌లు, ప్రపంచవ్యాప్తంగా అధునాతన వైద్య పరమైన మార్పులు వాటిలో సానుకూలప్రతికూల అంశాలపై చర్చించనున్నారు.

నేడు చిరంజీవినీకుమారి సంస్మరణ సభ

కాకినాడ రూరల్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ప్రముఖ విద్యావేత్త, మానవతావాది ఐడియల్ విద్యాసంస్థల కరస్పాండెంట్, కార్యదర్శి డాక్టర్ పాలెపు చిరంజీవినీకుమారి ఈనెల 1న మరణించారు. ఆమె సంస్మరణార్థం కాకినాడ-సామర్లకోట రోడ్డులోని ఐడియల్ కళాశాల ప్రాంగణంలో గురువారం సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్టు పూర్వ విద్యార్థి దామెర మురళీ తెలిపారు. ఈ సభలో ఆమె అభిమానులు, సాహిత్య ప్రజాసంఘాలువారు, పురప్రముఖులు, రాజకీయ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొని నివాళులర్పించాలని కోరారు.

అంతర్వేదిలో వైభవంగా మహా జ్యేష్ఠాభిషేకం


మహా జ్యేష్ఠాభిషేకానికి జలాలను తీసుకెళ్తున్న అర్చకులు, అధికారులు

అంతర్వేది, జూన్ 11(ఆంధ్రజ్యోతి): నవ నారసింహ క్షేత్రాల్లో ఒకటైన కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలంలోని అంతర్వేది పుణ్యక్షేత్రం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జ్యేష్ఠా నక్షత్ర మహాపర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారి మూలవరులకు సప్తనదీ జలాలతో మహా జ్యేష్ఠాభిషేకం, మహాశాంతి హోమం బుధవారం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు పాణింగపల్లి శ్రీనివాసకిరణ్ ఆధ్వర్యంలో స్థానాచార్య, అర్చక, వేద పండితులు, పండితోత్తములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, చతుర్దశ కలశారాధన, నవకలశారాధన, పంచామృత కలశారాధన, సప్తనదీ కలశ ఆవాహనాలు, ఆరాధనలు, విశేష అర్చనలు, అగ్ని మధనము, అగ్ని హోత్రములు చేపట్టారు. అర్చకులు, అధికారులు కలశములతో సప్త నదీ జలాలను తీసుకుని ఆలయ ప్రదక్షిణ చేసి అగ్ని ప్రతిష్ఠాపన అనంతరం నదీ జలాలు, చతుర్దశ కలశాలు, పంచామృత కలశలతోను స్వామివారి మూలవరులకు మహాజ్యేష్ఠాభిషేకం నిర్వహించారు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పూర్ణాహుతిలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ చైర్మన్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా కలిదిండి కుమారరామగోపాలరాజా బహదూర్, రాష్ట్రమార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల నరసింహారావు, రాజోలు నీటిసంఘం చైర్మన్ పినిశెట్టి వెంకటస్వామి, వైస్ చైర్మన్ ఆకన బాబ్జినాయుడు, దిరిశాల బాలాజీ పాల్గొన్నారు.

తైక్వాండో చాంపియన్‌గా ఉమ్మడి జిల్లా

కార్పొరేషన్ (కాకినాడ), జూన్ 11(ఆంధ్ర జ్యోతి): అనంతరం జిల్లా తాడిపత్రిలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో చాంపియన్‌గా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నిలిచింది. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల నుంచి 80 మంది విద్యార్థులు పాల్గొనగా 38 గోల్డు, 12 సిల్వర్, 17 బ్రాంజ్ మొత్తం 67 మెడల్స్ సాధించి 43 వ రాష్ట్రస్థాయి పోటీల్లో ఓవరల్ చాంపియన్‌గా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నిలిచింది. రెండో స్థానంలో కడప, మూడోస్థానంలో అనంతరం జిల్లాలు నిలిచాయని జిల్లా సెక్రెటరీ బి.అర్జున్‌రావు తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను డీఎస్డీవో శ్రీనివాస్ కుమార్, జిల్లా ఒలింపిక్ సెక్రెటరీ, ప్రెసిడెంట్లు అభినందించారు. కార్యక్రమంలో నేషనల్ రిఫరల్ ఎస్.సాయి, రోహిత్ జోషి, మణికంఠ, పిభార్గవి అభిషేక్ పాల్గొన్నారు.


మెడల్స్ సాధించిన తైక్వాండో క్రీడాకారులు

వ్యక్తి అనుమానాస్పద మృతి

తుని రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తునిలో వ్యక్తి అను మానాస్పదంగా మృతిచెందిన ఘటన కలకలం రేపింది. 16వ నంబరు జాతీయ రహదారిని అనుకుని కొండవారిపేట సమీపంలో చర్చి ఎదురుగా ఉన్న పొదల్లో వ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెంది ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మృతి చెందిన వ్యక్తి పిఠాపురం రూరల్ కోలంక గ్రామానికి చెందిన నంద్యాల వీరభద్రరావు (35)గా తుని సీఐ గీతా రామకృష్ణ తెలిపారు. అతడు ఈనెల కనిపించకుండాపోవడంతో పిఠాపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్టు ఆయన చెప్పారు.

రాజమహేంద్రవరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

» గోదావరి పుష్కర ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి



గోదావరి పుష్కర ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్సీ సోము, శాప్‌చైర్మన్ నాయుడు, కమిషనర్ కేతన్‌గార్గ్

రాజమహేంద్రవరంసిటీ, జూన్ 11(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం 2వ డివిజన్ వెంకట్రామయ్యనగర్‌లో మునిసిపల్ సాధారణ నిధులు రూ.కోటి91లక్షలు, శాప్‌నిధులు రూ.కోటి 50లక్షలు కలిపి మొత్తం రూ.3కోట్ల41లక్షల నిధులతో నిర్మించిన గోదావరి పుష్కర ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథులుగా రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్సీ సోమ వీర్రాజు, శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కమిషనర్ కేతన్‌గార్గ్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా గోదావరి పుష్కర ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో విభాగాలను ఆదిరెడ్డి వాసు, శాప్ చైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజులు ప్రారంభించారు. అనంతరం కాంప్లెక్స్‌లో టేబుల్ టెన్నిస్, బిలియర్డ్స్, రైఫిల్ షూటింగ్, క్యారమ్స్, చెస్‌లను కొద్దిసేపు ఆడి ఉత్తేజపరిచారు. అనంతరం ఆదిరెడ్డి వాసు మా ట్లాడుతూ రాజమహేంద్రవరం చరిత్రలో గోదావరి పుష్కరాలు ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఒక మైలు రాయిగా నిలిచిపోతుందన్నారు. కాంప్లెక్స్‌లో కేరమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్, షూటింగ్, స్నూకర్ బిలియర్డ్స్‌తోపాటు జిమ్ కూడా ఉంద న్నారు. ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ద్వారా నగరపాలక సంస్థకు ఏటా రూ.10లక్షల ఆదాయం సమకూరనుందని తెలిపారు. ఖేల్ ఇండియా ద్వారా వీఎల్ పురం లారీ స్టాండ్ వద్ద రూ.50 కోట్లతో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ సోమువీర్రాజు మా ట్లాడు తూ క్రీడా సంస్కృతిని పెంపొందించడానికి కేం ద్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు పేరుతో ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతి తర్వాత రాజమహేంద్రవరంలోనే రైఫిల్ షూటింగ్ ఉన్నట్లు చెప్పారు. మరోవైపు క్రీడలపట్ల మక్కువతో ముఖ్యమంత్రి చంద్రబాబు క్రీడా రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు రవినాయుడు తెలిపారు. ఇప్పటివరకు ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్‌ను 2శాతం నుంచి 3శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన వారికి రూ.7కోట్ల నగదు ప్రోత్సాహంతోపాటు గ్రూ ప్-1 ఉద్యోగం అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. తాజా డీఎస్సీ నోటిఫికేషన్ కింద క్రీడా కోటాలో 421 పోస్టులను కేటాయించినట్లు తెలిపారు. రానున్నరోజుల్లో రాజమహేంద్రవరంలో వాటర్ గేమ్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అనంతరం కమిషనర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నగరంలో యువతలోదాడివున్న క్రీడానైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ ఇండోర్ స్పోర్ట్స్‌కాంప్లెక్స్ దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వై.శ్రీనివాస్, వర్రే శ్రీనివాసరావు, మజ్జి రాంబాబు, ఉప్పులూరి జానకి రామ య్య, నక్కా దేవి వరప్రసాద్, బుడ్డిగ రాదా, కోసూరి చండీప్రియ, తురకల నిర్మల, కప్పల వెలుగు కుమారి, కురగంటి సతీష్ పాల్గొన్నారు.

ఆరు నెలల్లోనే నిర్మాణాలను పూర్తిచేస్తాం

● శాప్ చైర్మన్ రవినాయుడు

దివాన్‌చెరువు, జూన్11 (ఆంధ్రజ్యోతి): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఖేలో ఇండియానిధులతో నిర్మిస్తున్న నిర్మాణాలను ఆరునెలల్లో పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని శాప్ చైర్మన్ రవినాయుడు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఖేలో ఇండియా నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా అధికార్లు, కాంట్రాక్టరు, విశ్వవిద్యాలయ ఇంజనీర్ గత పాలకులు అనాలోచిత నిర్ణయాలవల్ల పనులలో జాప్యం జరిగిందన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తయ్యేందుకు రూ.6.10కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ3.16 కోట్లు అవసరం అవుతుందన్నారు. నన్నయ వీసీ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ శాప్ సహకారంతో ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణాలను పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయం, శాప్ అధికార్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


నిర్మాణ పనులు పరిశీలిస్తున్నశాప్ చైర్మన్ రవినాయుడు


డీఎంహెచ్‌వో డాక్టర్ నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎన్జీవో నాయకులు

ఆఫీస్ బేరర్స్‌కు రాయితీ ఇవ్వాలి

జీజీహెచ్(కాకినాడ)జూన్ 11(ఆంధ్రజ్యో తి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని మెడికల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఏపీ ఎన్జీవో సంఘంలో ఆఫీస్ బేరర్స్‌గా పని చేస్తున్న ఉద్యోగులను వారు ఆఫీస్ బేరర్స్ గా ఎన్నికైన నాటి నుంచి 9 సంవత్సరాల వర కు అదే స్టేషన్‌లో పనిచేసేందుకు మినహాయింపు ఇవ్వాలని ఏపీ ఎన్జీవో సంఘ నాయకులు బుధవారం డీఎంహెచ్‌వో డాక్టర్ జె.నరసింహ నాయక్‌ను కలిసి వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన క్లారిఫికేషన్‌ను డీఎంహెచ్‌వోకు వివరించి బదిలీలు పారదర్శకంగా చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీ ఎన్జీవో సంఘ అధ్యక్షుడు జి.రామ్‌మోహన్ రావు, కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పాలపర్తి మూర్తిబాబు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, సరెళ్ళ చంద్రరావు, రామకృష్ణ, చార్లెస్ పాల్, అరదాడి సత్తిరాజు పాల్గొన్నారు.

కేశవదాసుపాలెంలో గ్యాస్ లీకేజీ

అంతర్వేది, జూన్ 11(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం బెల్లకొండవారి మెరక సమీపంలో బుధవారం రాత్రి స్వల్పంగా గ్యాస్ లీకేజీ అయింది. కొత్తగా వేసిన పైపులైను నుంచి గ్యాస్ లీకవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అడుగు భాగాన ఉన్న గ్యాస్ పైపులైను నుంచి గ్యాస్ లీకవడంతో ఆ ప్రదేశంలో ఉన్న నీటిలో నుంచి బుడగలు రావడంతో ఓఎన్జీసీ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. తరచూ అక్కడ గ్యాస్ లీకవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఇళ్ల మధ్యలో నుంచి పైపులైను వెళ్లి తరచూ గ్యాస్ లీకేజీలు జరుగుతుండడంతో భయభ్రాంతులకు గురవుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. దీనిపై ఓఎన్జీసీ అధికారులు చర్యలు తీసుకుని గ్యాస్ లీకేజీని శాశ్వతంగా అరికట్టాలని గ్రామస్తులు కోరారు.


కేశవదాసుపాలెం గ్రామంలో ఓఎన్జీసీ పైపులైను నుంచి లీకవుతున్న గ్యాస్

ఉచిత నిర్బంధ విద్య పిల్లల హక్కు

● డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మీ



సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మీ

రాజమహేంద్రవరం, జూన్ 11(ఆంధ్రజ్యోతి):ఉచిత నిర్బందవిద్య పొందడం పిల్లల హక్కు అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్‌జడ్జి ఎన్.శ్రీలక్ష్మీ పేర్కొన్నారు. 'నల్సా-బాలబాలికలకు స్నేహపూర్వక న్యాయ సేవల పథకం-2024', 'మానసిక అనారోగ్యం, మేధో వైకల్య వ్యక్తులకు చట్టపరమైన సేవల పథకం-2024'పై బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత నిర్బంధ విద్య పొందడం 6 నుంచి 14ఏళ్లలోపు పిల్లలకు రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. వివిధ కారణాలవల్ల బడికి దూరమైన వారిని గుర్తించి మళ్లీ చదువుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగులకు ఉన్న సేవలను సమర్థ వంతంగా అందించాలన్నారు. డీఎల్ఎస్ఏ ద్వారా అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవల గురించి పిల్లలకు వివరించారు. అనంత రం ప్రజలకు అందించాల్సిన చట్టపరమైన హక్కుల విషయమై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందా ల్సిందేనని స్పష్టం చేశారు. ఈవిషయంలో ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు. ప్రభుత్వాస్పత్రి డాక్టరు హరిచంద్ర, జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ లీగల్ అధికారి గౌరి, డీటీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జీజీయు, కేపీఎంజీ, మెక్వైరీ వర్శిటీల మధ్య ఎంవోయూ

రాజానగరం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జీజీయు) ఆస్ట్రేలియాలోని ప్రఖ్యాత మెక్వైరీ యూనివర్శిటీ, ప్రముఖ సంస్థ కేపీఎంజీ ఇండియాతో అవగాహన ఒప్పందాలు(ఎంవోయు)చేసుకుంది. ఈసందర్భంగా జీజీయు ఛాన్సలర్ కేవీవీ సత్యనారాయణ రాజు(చైతన్యరాజు)జీజీయు క్యాంపస్‌లో నిర్వహి ంచిన ప్రత్యేక సమావేశంలో ఇందుకు సంబ ంధించిన ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈకార్యక్రమంలో జీజీయు ప్రో ఛాన్సలర్ కె.శశికిరణ్ వర్మ మాట్లాడుతూ కేపీఎంజీ, మెక్వైరీ యూనివర్శిటీలతో ఎంవోయు జరగడం జీజీయు చరిత్రలో ఒక మైలురాయి గా నిలిచిపోతుందన్నారు. ముఖ్యంగా బీటెక్ కోర్సులో సైబర్ సెక్యూరిటీ స్పెషలైజేషన్ తరగతులు ప్రారంభమవుతాయన్నారు. దీంతో విద్యార్థులకు అంతర్జాతీయస్థాయిలో అవకాశాలు లభిస్తాయన్నారు. జీజీయు ఛాన్సలర్ చైతన్య రాజు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలతో బోధన అందించేందుకు జీజీయూ ఎల్లప్పుడూ ముందుండే సంస్థ అని అన్నారు. కే పీఎంజీ ఇండియా ఎడ్యుకేషన్ అండ్ స్కిల్ డవలప్‌మెంట్, గవర్నమెంట్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ నేషనల్ లీడర్ నారాయణన్ రామస్వామి మా ట్లాడుతూ డిజిటల్ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో జీజీ యూ వంటి విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయడం ద్వారా విద్యా ర్థులకు ప్రతిభను ప్రదర్శించే అవకాశాలు కలుగుతాయన్నారు. అతిథులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో మెక్వైరీ యూనివర్శిటీ సైబల్ స్కిల్స్ అకాడమీ సీఈవో మేట్‌బుష్బీ ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. కేపీఎంజీ ఇండియా నుంచి మహవీర్ అగర్వాల్, రాఘవన్ ఎస్, జీజీయూసాంకేతిక సలహాదారు సుమంత్, వైస్ చాన్సలర్ యు.చంద్రశేఖర్, ప్రోవైస్ చాన్సలర్ కేవీటీ రాజు, రిజిస్ట్రార్ పీఎంఎంఎస్ శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్స్, డైరెక్టర్లు, డీన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ప్రతినిధులు

కరప వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారిగా శ్రీనివాసులు

కరప, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కరప వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి అధికారిగా టి.శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు చేప ట్టారు. కొవ్వూరు కమిటీ నుంచి బదిలీపై కరప వచ్చారు. బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులకు మార్కెట్ కమిటీసిబ్బంది సాదరంగా ఆహ్వానం పలికారు.

జగన్ నోరు మెదపకపోవడం దేనికి సంకేతం

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతనిధి మోకా

కాకినాడ సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధానిని సాక్షి ఛానల్‌లో దారుణంగా అభివర్ణించడం, ఆందోళనలు చేస్తున్న మహిళలను వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి సంకరజాతితో పోల్చడం సిగ్గుచేటని, ఇంత జరుగుతున్నా జగన్‌రెడ్డి నోరు మెదపకపోవడం దేనికి సంకేతమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ మోకా ఆనందసాగర్ ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్ నుంచి పడేలా కుక్క బిస్కట్ల కోసం రాజధాని మహిళలను అగౌరవపరచిన సజ్జల రామకృష్ణారెడ్డే అసలైన సంకరజాతి అన్నారు. తల్లిని, చెల్లిని మెడపట్టి గెంటేసిన తాడేపల్లి ప్యాలెస్ పెద్దలది సంకరజాతేనని మండిపడారు. సభ్య సమాజం తలదించుకునేలా సంస్కారహీనంతో చిల్లర మాటలు మాట్లాడుతున్న వైసీపీ నేతలు రాజకీయంగా కనమరుగడం, ఆ పార్టీ అంతరించిపోవడం ఖాయమన్నారు. తప్పు చేసినవారికి, చట్టాన్ని ఉల్లంఘించి వ్యవహరించిన వారందరికీ శిక్ష తప్పదన్నారు. వైసీపీ నేతలు త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆనందసాగర్ హెచ్చరించారు.

వైసీపీ నేరస్తులు తప్పించుకోలేరు : పావని

కాకినాడ సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రెడ్ బుక్‌లో పొందుపరిచిన వైసీపీ నేరస్తులు తప్పించుకోలేరని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ మేయర్ సుంకర పావని హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో గత వైసీపీ అరాచక పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి అసెంబ్లీ పరువు తీసి, ప్రజాస్వామ్యాన్ని నవ్వుల పాలు చేసి నాయకులమని చెప్పుకునే నేరస్తుల పేర్లనే యువనేత నారా లోకేశ్ రెడ్ బుక్‌లో పొందుపరిచారన్నారు. ఈ బుక్‌లో నేరస్తుల పేర్లు మాత్రమే ఉన్నాయని, నేరం చేసిన వారే ఆ రెడ్ బుక్‌ను చూసి భయపడుతున్నారన్నారు. ఏడాదిగా రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతున్నదని, రానున్న రోజుల్లో మరింత మెరుగైన పాలన ప్రజలుచూస్తారని పావని పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్



పెద్దాపురం: అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

పెద్దాపురం, జూన్ 11(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ అన్నారు. మండలంలో చదలాడ, కాండ్రకోట గ్రామా ల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)తో కలిసి ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింద న్నారు. ప్రభుత్వంపై ప్ర జలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు ఎలిశెట్టి నాని, నూనె రామారావు, టి.శ్రీనివాస్ ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

సామర్లకోట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సామర్లకోట మండలం పి.వేమవరం, పనసపాడు గ్రామాల్లో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు చేశారు. టీడీపీ మండలాధ్యక్షుడు తోటకూర శ్రీనివాసు, సర్పంచ్ చీకట్ల వెంకటేష్‌ల ఆధ్వర్యంలో పనసపాడులో రూ.70 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును రాజప్ప ప్రారంభించారు. పి.వేమవరంలో రూ.25 లక్షలతో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.హిమమహేశ్వరి, ఈవోపీఆర్డీ భైరవమూర్తి, టీడీపీ నాయకులు మునిరెడ్డి శ్రీరాములు, మునిరెడ్డి రాంబాబు, రాజా సూరిబాబు రాజు తదితరులు ఉన్నారు.

తపాలా జీవిత బీమా ఏజెంట్ల నియామకానికి దరఖాస్తులు

కాకినాడ సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): తపాలా జీవిత బీమా డైరెక్ట్ ఏజెంట్లుగా నియామకానికి ఉత్సాహవంతులైన అర్హత గల యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్.నవీన్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో దరఖాస్తు నమూనాను తమ కార్యాలయంతో పాటు కాకినాడ డివిజన్‌లోని ఏ పోస్టాఫీసు నుంచైనా పొందవచ్చన్నారు. పదోతరగతి ఉత్తీర్ణత అంతకంటే ఎక్కువ, విద్యార్హత, 18 ఏళ్లు దాటిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యరులు తమ బయోడేటా, వయసు, విద్యార్హత, అవసరమైన ధృవీకరణ పత్రాలు, ఏదైనా అనుభవ ధృవీకరణ పత్రాలతో దరఖాస్తును ఈ నెల 20వ తేదీ లోపు కాకినాడ డివిజన్ పోస్టల్ సూపరిటెండెంట్ కార్యాలయానికి పంపాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన పంటలు

డాక్టర్ ఉమర్‌ఆలీషా



పిఠాపురంలో దుక్కి దున్నుతున్న ఉమర్‌ఆలీషా

పిఠాపురం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు సాగు చేయడం ద్వారా నాణ్యమైన పంట ఉత్పత్తులు లభించడంతో పాటు పంచభూతాలను కాపాడుకోవచ్చని విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్మాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్‌ఆలీషా తెలిపారు. పిఠాపురం శివారులోని పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా బుధవారం సస్యవృద్ధి బీజారోపణోత్సవం నిర్వహించారు. ఆధ్యాత్మిక వ్యవసాయ విధానాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఆరేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఉమర్‌ఆలీషా తెలిపారు. డ్రోన్లతో వ్యవసాయం, డ్రోన్ పైలట్ల శిక్షణ తదితర అంశాలపై తెలంగాణలోని ప్రొఫెసర్ జయశంకర్, వ్యవసాయ విద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త నడింపల్లి రామగోపాలవర్మ, పంటల్లో జీవ నియంత్రణ పద్ధతులపై అంబాజీపేట హార్టికల్చర్ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్‌బీవీ చలపతి వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న విశిష్ట రైతులు దారపురెడ్డి వెంకన్న, దార్లంక సూరిబాబు, యాండ్ర చంద్రావతి, దాసరి పెద్దనాగేశ్వరరావు, గుళ్లపల్లి వీరభద్రరావు, ప్రకృతి వ్యవసాయ శిక్షకుడు చీమల వెంకటేష్‌లను సత్కరించారు. ఏపీ ప్రభుత్వ విశ్రాంత జాయింట్ సెక్రటరీ వాసంశెట్టి సత్యనారాయణమూర్తి, గోలి సుభాష్, పృథ్వీరాజ్ కఠారి, పొట్టు శశికాంత్, కెప్టెన్ అజ్జరపు మల్లిఖార్జునరావు, ఎస్సార్ కార్పోరేషన్ మాజీ సీఈవో జీవీ కృష్ణంరాజు గో ఆధారిత వ్యవసాయంపై వివరించారు. కార్యక్రమంలో పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు ఏవీవీ సత్యనారాయణ, ఎన్‌టీవీ ప్రసాదవర్మ, కన్వీనర్ పేరూరి సూరిబాబు, అహ్మద్ ఆలీషా, హుస్సేన్‌షా, ఆకుల రవితేజ, కోరుమిల్లి అప్పలస్వామి తదితరులు ఉన్నారు.

48 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలు సీజ్

కొత్తపల్లి, జూన్ 11(ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు పిఠాపురం సీఐ శ్రీనివాస్ నేతృత్వంలో కొత్తపల్లి ఎస్ఐ జి.వెంకటేష్ సిబ్బందితో బుధవారం తెల్లవారుజామున మూలపేట సెంటర్లో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. 48 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలను సీజ్ చేశారు. అక్రమంగా తరలిస్తున్న 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కాకినాడ రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ మండలం సర్పవరంలో రూ.98లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కలెక్టర్ షాన్‌మోహన్, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ బుధవారం శంకుస్థాపనచేసారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 200పనులను ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ కాకినాడ రూరల్ నియోజకవర్గంలో గడిచిన ఏడాదిగా సుమారుగా 370 సీసీరోడ్లు, ఇరిగేషన్ కాలువల పనులు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డ్వామాపీడీ వెంకటలక్ష్మి, ఆర్డీవో మల్లిబాబు, తహశీల్దార్ కుమారి, ఎంపీడీవో సతీష్,ఎంపీపీ అనంతలక్ష్మి పాల్గొన్నారు.

సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే నానాజీ



వేళంగిలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నానాజీ

కరప, జూన్ 11(ఆంధ్రజ్యోతి): కరప మండలం వేళంగిలో రూ.30లక్షల వ్యయంతో నిర్మించిన సిమ్మెంటురోడ్డును కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ బుధవారం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వంలో మారు మూల గ్రామాల్లో సైతం రోడ్లు నిర్మించి ప్రయాణ సౌకర్యం కల్పించాలన్న ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పాలన సాగిస్తుందన్నారు. జనసేన నాయకులు పాల్గొన్నారు.

'మడ అడవులతో రక్షణ'

తాళ్లరేవు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వైపరీత్యాలకు మడ అడవులు రక్షణ గోడలా పనిచేస్తాయని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహేష్ అన్నారు. బుధవారం చత్తీష్‌గడ్ రాష్ట్రం నుంచి వచ్చిన ఎస్ఐఎఫ్‌టీ విద్యార్థులకు 15రోజుల శిక్షణలో భాగంగా కోరింగలో మడ అడవులు, వన్యప్రాణుల సరంక్షణపై వివరించారు. అడవులను సందర్శించి విద్యార్థులు ఆనందించారు. పలువురు అటవీశాఖ అధికార్లు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

గొల్లప్రోలు రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): జ్యేష్ట పౌర్ణమి సందర్భంగా దుర్గాడ శివాలయంలో పంచాయతన సమేత ఉమారామలింగేశ్వరస్వామి చెంతన కొలువైన లలితాదేవికి అభిషేకాలు, కుంకుమార్చనలు, సహస్ర నామార్చనలు, సహస్ర నామ పారాయణలు నిర్వహించారు. తాటిపర్తి అపర్ణాదేవికి పంచామృత సహిత సుగంధ్ర ద్రవ్యాలు, 18 రకాల పళ్లరసాలతో అభిషేకం జరిగింది. సహస్ర గులాబి అర్చన, సహస్ర నామ కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఆకొండి ప్రభాకరశాస్త్రి, వేదపండితుడు ఆకొండి వెంకటేశ్వరశర్మలు ఈ కార్యక్రమాలు జరిపించారు.

నేడు కూటమి విజయోత్సవ ర్యాలీ

కాకినాడ సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా గురువారం ఉదయం 9 గంటలకు కాకినాడ బాలాజీచెరువు సెంటర్ నుంచి విజయోత్సవ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ర్యాలీ బాలాజీ చెరువు సెంటర్ నుంచి సాలిపేట, మెయిన్ రోడ్డు మీదుగా తిరిగి బాలాజీచెరువు సెంటర్ కు చేరుతుంది. ఈ మేరకు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తమ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నేడు పిఠాపురంలో యోగాంధ్ర కార్యక్రమం

పిఠాపురం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాతబస్టాండు మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఉదయం 7 నుంచి 8గంటల వరకూ యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పాడా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.చైత్రవర్షిణి తెలిపారు. పిఠాపురం పురపాలక సంఘం, పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొనాలని కోరారు. పిఠాపురంలో యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సామర్లకోట, జూన్ 11 (ఆంధ్ర జ్యోతి): సామర్లకోట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పలు ఫీడర్లు వార్షిక మరమ్మతులు, స్తంభాలు, విద్యుత్ తీగెలు ఏర్పాటు, ట్రీకటింగ్ పనులు నిర్వహిస్తున్నందున శుక్ర, శనివారాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ కార్యనిర్వాహక ఇంజనీరు ఏవీఎన్ఎస్ ప్రభాకర్ బుధవారం తెలిపారు. ఉప్పువారి సత్రం, అంబేడ్కర్ పార్క్, టిడ్కో గృహసముదాయాలు, పిఠాపురం రోడ్డు, జల్లూరు వ్యవసాయ ఫీడరు, ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ పేర్కొన్నారు.

మరిడమ్మ హుండీల ఆదాయం లెక్కింపు

పెద్దాపురం, జూన్ 11(ఆంధ్రజ్యోతి): మరిడమ్మ హుండీల ఆదాయాన్ని ధర్మదాయ, రెవెన్యూ పోలీస్ అధికారుల సమక్షంలో బుధవారం లెక్కించారు. 79 రోజులకు హుండీల ద్వారా రూ.6,26,788, అన్నదాన హుండీ ద్వారా రూ.23,226 మొత్తం రూ.6,50,014 ఆదాయం సమకూరిందని దేవస్థానం సహాయ కమిషనర్ కె.విజయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో కుమార రామ భీమేశ్వర స్వామి దేవస్థానం ఈవో బళ్ళ నీలకంఠం పాల్గొన్నారు.

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ పూజలు



ప్రత్యేక పూజల్లో డాక్టర్ చంద్రశేఖర్

సామర్లకోట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్(అమరావతి) బుధవారం రాత్రి సామర్లకోట కుమారరామ భీమేశ్వరాలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో ఆలయానికి చేరుకున్న చంద్రశేఖర్‌కు ఆలయ సూపరింటెండెంట్ ఈశ్వరరావు ఆధ్వర్యంలో వేదపండితులు మంగళవాయిద్యాల మధ్య సాదరంగా స్వాగతం పలికారు. అన్ని ఉపాలయాలను దర్శించిన అనంతరం భీమేశ్వరస్వామికి అభిషేక పూజలు, బాలాత్రిపుర సుందరి అమ్మవారికి విశేష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. నంది మండపం వద్ద ఆలయ పండితులు వేదాశీ ర్వచనంతో ప్రసాదాలు.. స్వామి,అమ్మవార్ల చిత్ర పటాన్ని ఆలయ అధికారుల చేతులమీదుగా అందజేశారు. భీమేశ్వరా అన్నదాన ట్రస్ట్ ప్రతినిధి బిక్కిన పరమేశ్వర సాయి సత్యనారాయణ ఉన్నారు.

సింహాచలం చిత్రపటానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాళి



సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కొండబాబు, రాజశేఖర్

కాకినాడ సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం చిత్రపటానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మేరకు బుధవారం గాజువాకలోని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆయన తండ్రి పల్లా సింహాచలం సేవలను కొనియాడారు. వీరితో పాటు టీడీపీ నాయకుడు నృశింహదేవర విశ్వనాథం ఉన్నారు.

డిప్యూటీ కమిషనర్‌గా కోన

కార్పొరేషన్ (కాకినాడ), జూన్ 11(ఆంధ్రజ్యోతి):కాకినాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌గా కోన శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన గతంలో 2022 ఏప్రిల్ నుంచి 2024 జనవరి వరకు డిప్యూటీ కమిషనర్‌గా కాకినాడ మున్సిపల్‌లో పనిచేశారు.

చేనేత కుటుంబానికి సాయం

కొత్తపల్లి, జూన్ 11(ఆంధ్రజ్యోతి): వాకతిప్పకు చెందిన చేనేత కార్మికుడు రాపర్తి అప్పన్న ఇటీవల అనారోగ్యం కారణంగా మృతిచెందాడు. వైసీపీ కొత్తపల్లి మండల నేతలు రావు చిన్నారావు, ఆనాల సుదర్శన్ కార్యకర్తలు అప్పన్న కుటుంబానికి రూ.10వేల నగదు, నిత్యావసర వస్తువులను అందజేశారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు పిఠాపురం విద్యార్థులు



పోటీలకు ఎంపికైన పిఠాపురం విద్యార్థులు

పిఠాపురం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు పిఠాపురం పట్టణానికి చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా కాకినాడ స్పోర్ట్స్ అథారటీ గ్రౌండ్స్‌లో జిల్లా స్థాయి యోగా పోటీలు జరిగాయి. ఇందులో చూపిన ప్రతిభ ఆధారంగా విద్యార్థులు కె.పవిత్ర, జి.విజయప్రభ, ఎస్.శాన్వి, వి.వెంకట సత్యరామకృష్ణ, ఆర్.శ్రీహరి దినేష్, ఎన్.సత్యంలను ఎంపిక చేశారు. వారిని యోగా గురువు వనం సత్యప్రియ, కోచ్‌లు వి.సాయి స్నిగ్ధ, వెంకట్ తదితరులు అభినందించారు.

మహిళలకు ఉచిత యోగా శిక్షణ

కార్పొరేషన్(కాకినాడ), జూన్ 11(ఆంధ్రజ్యోతి): రెడ్‌క్రాస్ సొసైటీ కాకినాడ జిల్లా శాఖ మహిళా శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో ఆది గురు యోగా పీఠం వ్యవస్థాపకుడు సచ్చితానంద యోగితో మహిళలకు ఉచిత యోగా శిక్షకుల శిక్షణ ప్రారంభిస్తున్నట్టు రెడ్‌క్రాస్ జిల్లా, రాష్ట్ర చైర్మన్ వైడీ రామారావు తెలిపారు. 3 నెలల ఈ సమగ్ర శిక్షణ తర్వాత యోగా సాధకులకు రెడ్‌క్రాస్ ధృవపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. 18 ఏళ్లు నిండి పదోతరగతి ఉత్తీర్ణులైన తెలుపు రేషన్ కార్డు కలిగిన మహిళలకు శిక్షణ ఇస్తారన్నారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న మొదటి 50మంది మహిళలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. జూన్ 23 నుంచి శిక్షణా తరగతులు నిర్వహిస్తామని, మరిన్ని వివరాలకు 08842371409,9182660025లో సంప్రదించాలన్నారు.

సత్యదేవుడి సన్నిధిలో ఆదాయపన్ను శాఖ కమిషనర్ పూజలు

అన్నవరం, జూన్ 11(ఆంధ్రజ్యోతి): సత్యదేవుడిని బుధవారం ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ డి.శ్రీనివాస్ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆయనకు ఆలయ ఈవో సుబ్బారావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు అందజేశారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

‘గిరి’ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన

- ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం



రంపచోడవరం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మారుమూల గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ధర్తీ అభజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ ద్వారా గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నట్టు ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో ఈ పథకం అమలుకు తొలుత 211 గ్రామాలను గుర్తించామన్నారు.అందులో అడ్డతీగల మండలం నుంచి -7, దేవీపట్నం-11, గంగవరం-47, మారేడుమిల్లి-40, రాజవొమ్మంగి-14, రంపచోడవరం-, వై.రామవరం-67 ఉన్నాయన్నారు. అలాగే సబ్ ప్లాన్ ఏరియాలో రౌతులపూడి-1, శంఖవరం-3, ప్రత్తిపాడు-2 గ్రామాలను గుర్తించినట్టు చెప్పారు. ఆయాగ్రామాల్లో వివిధశాఖల అధికారులు, సిబ్బందితో కలిసి కమిటీలను నియమించామన్నారు. ప్రధానంగా ఆధార్, ఆయుష్మాన్ భారత్ కార్డులు, పక్కాగృహాలు, పాఠశాలల నిర్మాణాలు, విద్యుత్ సదుపాయాలు,తాగునీరు, వైద్యసేవలు అందించేందుకు చర్యలు చేపడతామన్నారు.

- గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి చర్యలు

ఏజెన్సీలోని జీడిమామిడి తోటల గిరిజన రైతులను ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టామని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అన్నారు. బుధవారం హెచ్ఎన్‌టీసీ ఫారంలో జీడిమామిడి తోటల పునరుద్ధీకరణ పథకంలో భాగంగా రైతులకు సబ్సిడీపై పురుగుమందులు, రంపాలు, స్ప్రేయర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌వో కె.చిట్టిబాబు, సర్పంచ్‌లు జి.చిన్నబాబు, ఎస్.బాపిరాజు, సబ్ అసిస్టెంట్లు నాగరాజు, భీమన్న, అబ్బాయిరెడ్డి, అప్పలస్వామి, శోభన్ , తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ గంగరాజు దొరకు పరామర్శ

దేవీపట్నం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): తాటివాడ గ్రామంలోని పాముగండి పంచాయతీ వార్డు మెంబర్ కారం గంగరాజుదొర చిన్నకుమారుడు మాస్టర్ ఇటీవల రాజమండ్రిలో జరిగిన ప్రమాదంలో కాలుపోగొట్టుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పాముగండి సర్పంచ్ కె.శివరెడ్డి, మాజీ సర్పంచ్ కోసు అచ్చిబాబు, మలుగుల శ్రీనివాస్‌రెడ్డి, బాబూరావు, కోండ్ల సురేష్‌రెడ్డి బుధవారం వెళ్లి గంగరాజు కుటుంబాన్ని కలిసి ధైర్యం చెప్పారు.

పందిరిమామిడిలో ఉపాధి పనులు



పనులు ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రంపచోడవరం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రంప పంచాయతీ పందిరిమామిడిలో బుధవారం ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పండా రాజమ్మ ఫారం పాండ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెదల దేవి, ఎంపీడీవో సుండం శ్రీనివాస్‌దొర, ఏపీడీ బీ.సత్యనారాయణ, జేఈ ఎడ్విన్, టెక్నికల్ అసిస్టెంట్లు వి.వీరన్న, కె.నాగరాజు, కూటమి నాయకులు అడబాల బాపిరాజు, పాటోజు సురేష్, రౌతు మంగ వీరబాబు, దిడ్డి జనార్దన్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

తొలిసారిగా మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స



శస్త్ర చికిత్స చేస్తున్న వైద్యాధికారులు

రంపచోడవరం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో బుధవారం సీనియర్ ఆర్థోపెడిక్ ప్రదీప్, సుధాకర్, రోషిని తొలి సారిగా మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్స చేశారు. గంగవరం మండలం నెల్లిపూడికి చెందిన మల్లపు మంగ పది సంవత్సరాలుగా మోకాళ్ల నొప్పితో బాధపడుతున్నానని తెలిపింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ టీవీ శేషారెడ్డి ఆదేశాల మేర కు బుధవారం మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స చేశారు. జిల్లాలో మొదటిసారి మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం కావడంతో వైద్య బృందాన్ని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అభినందించారు.

గోవిందగిరి వేంకటేశ్వరుడికి జ్యేష్టాభిషేకం



జ్యేష్టాభిషేకం చేస్తున్న అర్చకులు

రంపచోడవరం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఐ.పోలవరం గోవిందగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి బుధవారం స్నపన తిరుమంజనము (జ్యేష్టాభిషేకం) కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారి నారాయణరాజు, అర్చకులు గోవర్ధనం మణికంఠాచార్యులు, శ్రీపార్థశ్రీనివాస్, వేదపండితులు సాయిరాం శర్మ, ధర్మప్రచార భక్త మండలి సమన్వయకర్త నల్లిమిల్లి వెంకటరామారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

‘కూటమి’ విజయోత్సవ ర్యాలీకి హాజరుకండి

దేవీపట్నం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటితో సంవత్సరం పూర్తయిన సందర్భంగా నిర్వహించనున్న విజయోత్సవ ర్యాలీకి పార్టీ కార్యకర్తలు, నాయకులు అధికసంఖ్యలో హాజరు కావాలని టీడీపీ మండల అధ్యక్షుడు మరిసెట్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. రంప చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, విజయభాస్కర్ ఆదేశాల మేరకు దేవీపట్నంలో కూటమి నేతల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, కేకు కట్ చేస్తామన్నారు.

పల్లా శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎంపీటీసీ

మోతుగూడెం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): డొంకరాయి ఎంపీటీసీ కరకా వెంకటరమణ విశాఖ శ్రీభూమి డెవలపర్స్ చైర్మన్ పట్నాల రామారావుతో కలిసి బుధవారం రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును విశాఖపట్నంలో కలిసి పరామర్శించారు. ఇటీవల ఆయన తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహచలం మృతిచెందిన విషయం తెలిసిందే.

సారా బట్టీలపై పోలీసుల దాడులు



బట్టీలను ధ్వంసం చేస్తున్న దృశ్యం

దేవీపట్నం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఎస్.రామన్నపాలెం గ్రామ శివారులో ఎస్ఐ షరీఫ్ తన సిబ్బందితో కలిసి బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 600 లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఎవరైనా సారాను తయారు చేసినట్టు వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



ధర్మవరంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ, ఎంపీ ఉదయశ్రీనివాస్

ప్రత్తిపాడు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా, కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ అన్నారు. దర్మవరంలో రూ.21లక్షలతో నిర్మించిన 3 అంగన్‌వాడీ భవనాలను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రహదారులు, తాగునీటి సౌకర్యాలు, అంగన్‌వాడీ భవనాలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ప్రత్తిపాడు గోకవరపు వీధిలో రూ.11లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు.. దర్మవరానికి మొదటిసారిగా విచ్చేసిన ఎంపీ ఉదయను ఎమ్మెల్యే, గ్రామస్తులు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు కొమ్ముల కన్నబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వత్సవాయి సూర్యనారాయణరాజు(మీసాల రాజు), సీబీఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ళ జగదీష్, జనసేన నాయకుడు ఎం.సూర్యకిరణ్, సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి, మంతెను శ్రీను, టీడీపీ నాయకులు బొల్లు కొండబాబు, దాట్ల అప్పన్నబాబు, దాట్ల కృష్ణబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు బొల్లు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



లింగంపర్తిలో రహదారి నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

ఏలేశ్వరం, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలోనే రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. బుధవారం రూ.70లక్షలతో తిరుమాలి రహదారి నిర్మాణానికి, నాబార్డ్ నిధులు రూ.3కోట్లతో కొండ తిమ్మాపురం రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఉపాధి హామీ పథకం నిధులతో లింగంపర్తి, సిరిపురం గ్రామాల్లో నిర్మించిన గోశాలలను ఆమె ప్రారంభించారు. భద్రవరం, సిరిపురం గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం

గండేపల్లి, జూన్ 11(ఆంధ్రజ్యోతి): జడ్.రాగంపేట గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించిన జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని బుధవారం ప్రారంభించారు. సీఎం చంద్రబాబు అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించగా ఇక్కడ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. రూ.6.50 కోట్లతో నిర్మించిన 30పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అన్ని రకాల వైద్య సేవలు అందు తాయన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అడపా భరత్‌బాబు, ఏలేరు ప్రాజెక్టు చైర్మన్ బస్వా వీరబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, డాక్టర్ స్వప్న, ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, ఎం.భద్రం, పి.రాంబాబు, డాక్టర్ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



తునిలో నిరసన తెలుపుతున్న మహిళలు

మహిళలను కించపరిచిన సాక్షి చానల్‌పై చర్యలు తీసుకోవాలి

తుని రూరల్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): అమరావతి మహిళలను కించపరిచిన సాక్షి చానల్, పేపర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తునిలో టీడీపీ మహిళా కార్యకర్తలు నాయకులు నిరసన చేపట్టారు. బుధవారం పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. గొల్ల అప్పారావు సెంటర్లో మానవహారంగా ఏర్పడి సాక్షి పత్రికకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ టౌన్ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, మున్సిపల్ మాజీ చైర్మన్ యినిగంటి సత్యనారాయణ, మోతుకూరి వెంకటేష్, మళ్ల గణేష్, మున్సిపల్ కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాచపల్లిలో ఏరువాక పనులకు శ్రీకారం

ప్రత్తిపాడు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకుడు విజయ్‌కుమార్, అధికారులు బుధవారం రాచపల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో భూమి పూజలు నిర్వహించి ఏరువాక పౌర్ణమి వేడుకలను ప్రారంభించారు. ఎద్దులతో అరక కట్టి ఎమ్మెల్యే సత్యప్రభ ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ కార్యక్రమం త్వరలో అమలు అవు తుందన్నారు. కార్యక్రమంలో డీడీఈడీఏ ఎఫ్‌టీసీ హరి, మండల వ్యవసాయాధికారి వైవీ గంగాధర్, జగ్గంపేట సబ్‌డివిజన్ వ్యవసాయాధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం.చినబాబు, స్థానిక టీడీపీ నాయకులు కన్నబాబు, ఇళ్ళ అప్పారావు, సీతబాబు, ఎం.శ్రీను, ఎం.బాబి, బద్ది రామారావు, అమరాది వెంకట్రావు, ఎస్.సత్తిరాజు, జ్యోతుల పెదబాబు, మదినే దొరబాబు, ఎస్.సీతబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

శంఖవరం, మే 11(ఆంధ్రజ్యోతి): అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే సత్యప్రభ, ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం వజ్రకూటంలో ఉపాధి హామీ నిధులు రూ.2కోట్లతో చేపట్టే బీటీ రోడ్డు పనులకు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం కత్తిపూడి, శంఖవరంలలో నిర్మాణం పూర్తిచేసుకున్న బాలుర హాస్టల్ భవనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పర్వత సురేష్, మేడిశెట్టి సూర్యకిరణ్, బద్ది రామారావు, వెన్నా శివ, కీర్తి వెంకటసుభాష్, ఈగల దేవుళ్లు, చింతంనీడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వజ్రకూటంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

బీసీవై పార్టీకి అనూష యాదవ్ రాజీనామా

ప్రత్తిపాడు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ లోక్‌సభకు బీసీవై పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేసిన డాక్టర్ డి.అనూషయాదవ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం తన రాజీనామా లేఖను అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్‌కు పంపారు. పెద్దిపాలెంలో తన కార్యాలయం వద్ద ఆమె విలేకరులతో మాట్లాడారు. ఎంపీ అభ్యర్థిగా కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా 10వేలకుపైగా ఓట్లువేసి ఆశీర్వదించిన ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు

రౌతులపూడి, జూన్ 11(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. బుధవారం బంగారుపేటలో గోశాల, రౌతులపూడిలో సీసీ రోడ్డును ప్రారంభించారు. బీబీపట్నం, ఎస్ఎస్‌పట్నం గ్రామంలో సీసీ రోడ్లుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంటిమల్ల రాజ్యలక్ష్మి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పైల సాంబశివరావు, టీడీపీ మండల అధ్యక్షుడు తమరాన సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఇటవశెట్టి సూర్యభాస్కరరావు, లాలం అప్పలనాయుడు, నల్లమిల్లి రవి, పైల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమాలు

గండేపల్లి, జూన్ 11(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం గండేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద గ్రామాల్లో రూ.3.50కోట్లతో చేపట్టే సీసీ, బీటీ రోడ్ల పనులకు, జడ్.రాగంపేట నుంచి నాయకంపల్లి వెళ్లే గండి కాలువ వద్ద రూ.2కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోర్పు లచ్చయ్యదొర, టీడీపీ మండలాధ్యక్షుడు పోతుల మోహనరావు, వైస్ ఎంపీపీ కుంచే రాజా, జిల్లా ఉపాధ్యక్షుడు కోర్పు సాయితేజ్, పరిమి బాబు, అడబాల భాస్కరరావు, వెలమాటి కాశీ, బొల్లంరెడ్డి రామకృష్ణ, పోసిన బాబురావు, పాలకుర్తి ఆదినారాయణ, తెలగారెడ్డి భద్రరావు, శీలామంతుల వీరబాబు, శ్రీదేవి, కొల్లి త్రిమూర్తులు, తహసీల్దార్ శ్రీనివాస్, ఏవో కె.చంద్రరావు, ఆర్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కిర్లంపూడిలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్

రూ.8.40 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

కిర్లంపూడి, జూన్ 11(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రూ.6కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం రూ.8.40కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి కిర్లంపూడి సత్యదేవ కల్యాణ మండపం వద్ద తూము కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు చదరం చంటిబాబు, కుర్ల చినబాబు ఆధ్వర్యంలో ఎంపీపీ తోట రవి అధ్యక్షతన పైలాన్‌ను ఎమ్మెల్యే నెహ్రూ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ సామర్లకోట నుంచి ప్రత్తిపాడు వెళ్లే ప్రధాన రహదారి నాలుగులైన్లగా విస్తరించేందుకు సీఎం చంద్రబాబుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. ఏలేరు ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో వరదలకు నష్టపోతున్న రైతులకు బెడ్ రెగ్యులేటర్లు నిర్మించేందుకు నిధుల విడుదలకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్, ఏలేరు ప్రాజెక్టు చైర్మన్ బస్వా వీరబాబు, తోట గాంధీ, సర్పంచ్ శ్రీలత రాంబాబు, నీటి సంఘం అధ్యక్షుడు తూము శ్రీరామమూర్తి, కాళ్ల వెంకటేష్, సర్పంచ్ వీరరెడ్డి కాశీబాబు, తూము పెద్ద, గౌతు చిన్న, మణికంఠస్వామి, స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, డీసీ చైర్మన్ నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజల అవసరాలను తీర్చిన ప్రభుత్వం

పైలాన్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల

జగ్గంపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు పైలాన్‌ను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆవిష్కరించారు. జగ్గంపేటలో జరిగిన కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ హాజరై శంకుస్థాపన స్థూపాన్ని ఆవిష్కరించారు. కూటమి ఏడాది పాలనలో జగ్గంపేట నియోజకవర్గంలో రూ.21.35కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని ఎమ్మెల్యే అన్నారు. అన్నక్యాంటీన్లు ప్రారంభించామని, ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను రూ.4వేలకు పెంచామన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశామన్నారు. జూన్ 12న తల్లికివందనం, జూన్ మూడో వారంలో అన్నదాన సుఖీభవ పథకాలను ప్రారంభిస్తామన్నారు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాండురంగ రాంబాబు,మహేష్, కొత్తకొండ బాబు, జనసేన జగ్గంపేట ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి రమేష్, బీజేపీ ఇన్‌చార్జ్ దాట్ల కృష్ణవర్మతో పాటు కూటమి నాయకులు, కార్యర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



తుని ఎంఈవో గీతాదేవికి ప్రైవేట్ పాఠశాలల తీరుపై వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

తుని ఎంఈవో గీతాదేవికి విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు

తుని రూరల్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం ఎంఈవో గీతా దేవికి ఫిర్యాదు చేశారు. విద్యా హక్కు చట్టంలో తమ పిల్లలకు సీట్లు వస్తే అన్ని పత్రాలు సమర్పించినా తుని పట్టణంలో కొన్ని ప్రైవేటు స్కూళ్ల యజమాన్యాలు ఏదో కారణం చెప్పి సీటు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వివరించారు. ఈవిషయాన్ని విద్యా శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని ఆమె తెలిపారు. సీట్లు కేటాయింపు జరగని స్కూళ్లను గుర్తించి వాటి వివరాలు అధికారులకు పంపుతానని చెప్పారు.

అపీత కుచాంబకు కుంకుమ పూజలు



కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

ప్రత్తిపాడు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): రాచపల్లి అడ్డురోడ్డు వద్ద వేంచేసి ఉన్న అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో అపీత కుచాంబ అమ్మవారికి బుధవారం మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా స్వామి,అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈపూజల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఏలేశ్వరానికి చెందిన దళే విజయ్‌కుమార్, రామలక్ష్మిల కుమార్తె లాస్య పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమ వాసులతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రమణ ఆశ్రమ నిర్వాహకులు రమణానంద ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలు నిర్వహించారు.

వనదుర్గ ఆలయంలో ప్రత్యంగిర హోమం

అన్నవరం, జూన్ 11(ఆంధ్రజ్యోతి): రత్నగిరి క్షేత్రరక్షకిగా పూజలందుకుంటున్న వనదుర్గ ఆలయంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యంగిర హోమం ఘనంగా జరిగింది. ఉదయం 9గంటలకు పండితులు గణపతిపూజతో కార్యక్రమం ప్రారంభించి మంత్రపూర్వకంగా ప్రత్యంగిర దేవతను ఆవాహన గావించారు. ఈసందర్భంగా జపాలు, పారాయణ నిర్వహించారు. 11 గంటలకు హోమగుండంలో సుగంధద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు. పండితుల వేదాశీర్వచనాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పేదలకు సేవ చేయడమే లక్ష్యం

ఏలేశ్వరం, జూన్ 11(ఆంధ్రజ్యోతి): పేదలకు సేవ చేయడమే లక్ష్యమని హైకోర్టు న్యాయవాది మెడబలిమి చలపతి అన్నారు. బుధవారం లింగంపర్తి గ్రామంలో గణేష్ నివాసంలో సీపీఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. చలపతి మాట్లాడుతూ పేదలకు న్యాయ సలహాలు, కోర్టు వివాదాలు తదితర అంశాల్లో ఎటువంటి అవసరం వచ్చినా అండగా ఉంటానన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సీపీఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీ నాయకులను ఆయన కొనియాడారు. జైభీమ్‌రావ్ భారత్‌పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడిశెట్టి వీరబాబు, గండేటి నాగమణి, పాకలపాటి సోమరాజు, రెడ్డి ఆనంద్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరిలోవ నిర్వాసితులకి రూ.39.56 కోట్ల కేటాయింపు

తుని రూరల్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): పోలవరం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో భాగంగా ఇళ్లు కోల్పోయిన కుమ్మరిలోవ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పునరావాసం, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపుతుంది. ఇప్పటికే నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించింది. ఆయా కాలనీలో పూర్తిస్థాయిలో మౌలిక వసతుల ఏర్పాటుకు ఆర్‌అండ్‌బీ శాఖ రూ.39.56కోట్లు నిధులు మంజూరు చేసిందని ఆర్‌అండ్‌బీ డీఈ ప్రకాశరావు తెలిపారు. త్వరలో ఈపనులు ప్రారంభానికి ఎమ్మెల్యే శ్రీకారం చుడతారని ఆయన స్పష్టం చేశారు.

ఏపీపీకి సన్మానం

ప్రత్తిపాడు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జికోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మణికంఠ కుమార్ ప్రత్తిపాడు కోర్టు నుంచి కృష్ణా జిల్లా నందిగామ కోర్టుకు బదిలీ కావడంతో బార్ అసోసియేసన్ సభ్యులు బుధవారం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజల చిట్టిబాబు, ట్రెజర్ పి.నాగేంద్ర రాజు, జాయింట్ సెక్రటరీ జి.కామేష్, సీనియర్ న్యాయవాదులు చెలంకురి రామకృష్ణ, బుగత శివ, పి.బలరాముడు, ఆర్.అత్తుత రామారావు, శివకుమార్, సూర్యప్రకాష్, కె.శ్రీనివాసరావు, మంజూష, రాయి శ్రీనివాసరావు,రాజాల సీతారామరాజు, జిగాటల కిషోర్, బ్రెహ ప్రసన్న, దుర్గ, న్యాయవాద గుమస్తాలు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కొత్త బస్‌పాస్‌లు

ఏలేశ్వరం, జూన్ 11(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు కొత్త బస్‌పాస్‌లు ఈనెల 14వ తేదీ నుంచి అందించనున్నట్లు బుధవారం డిపో మేనేజర్ జి.వి.సత్యనారాయణ తెలిపారు.స్థానిక ఆర్టీసీ ప్రాంగణంలో కౌంటర్ వద్ద శనివారం ఉదయం 8గంటల నుంచి కొత్త బస్‌పాస్‌లు అందిస్తారన్నారు.

పారిశుధ్యంలేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

గండేపల్లి, జూన్ 11(ఆంధ్రజ్యోతి): గ్రామాలను అందంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపడుతోందని ఎన్టీరాజాపురం, సింగరంపాలెం కార్యదర్శి వెంకటరామనాథ్ అన్నారు. బుధవారం ఎన్టీరాజాపురంలో డ్రైనేజీలో పారిశుధ్య సిబ్బందితో పూడిక తీయించి దోమల మందు పిచికారీ చేయించారు.

వైభవంగా పార్వతీ కల్యాణం

తొండంగి, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ఏ.కొత్తపల్లి కదంబ క్షేత్ర 14వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం పార్వతి కల్యాణాన్ని నిర్వహించారు. క్షేత్రంలోని భువనేశ్వరీ సమేత విజయేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సమక్షంలో అర్చకులు పార్వతీ పరమేశ్వరుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. క్షేత్ర నిర్వాహకులు భూమానంత భారతి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ప్రైవేట్ పాఠశాలలకు నోటీసులు

తుని రూరల్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రైవేటు పాఠశాలల్లో కల్పించాల్సిన ఉచిత అడ్మిషన్లు కల్పించక పోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా విద్యాశాఖ అధికారి, స్థానిక ఎంఈవో కార్యాలయానికి అధిక సంఖ్యలో ఫిర్యాదులు చేశారు. దీంతో విద్యాశాఖ జిల్లా ఉన్నతాధికారులు తునిపట్నంలో 3 ప్రైవేటు పాఠశాలలకు నోటీసులు జారీ చేశారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి ఆహ్వానం

జగ్గంపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): జగ్గంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ సబ్జెక్టు బోధించడానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. ఎంఎస్సీ ఫిజిక్స్‌లో 50శాతం మార్కులు సాధించిన వారు ఈనెల16న ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు.